

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శుక్రవారం 24-07-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 108 రూ॥ 6.00

## "కేటీఆర్" 50 ఏళ్ల పుట్టినరోజు వసంతానికి "నేటిధాత్రి" అందిస్తున్న శుభాకాంక్షలు



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888



# తెలంగాణ సోల్జర్.. పొలిటికల్ ఫైటర్!




## నిండు గుణం, నిండైనా వ్యక్తిత్వం

మంచి తనానికి ప్రతి రూపం..మహోన్నత ఆశయ కర్తవ్యం.

తెలంగాణ ను అన్ని రకాలుగా ముందుంచాలన్న తపనకు నిర్వచనం.





•పారిశ్రామిక రంగాన్ని పరుగులెత్తించిన పాలనా ప్రగతి చక్రం.

•పదేళ్లలో హైదరాబాద్ రూపు రేఖలు మార్చిన ఆకుంటిత దీక్షకు నిలువెత్తు సాక్ష్యం.

- సాహసం సిద్ధాంతం.. సోదర భావం కేటీఆర్ వ్యక్తిత్వం.
- మానవత్వానికి సంకేతం.. మనసున్న మనిషిగా సేవా దృక్పథం.
- యువతకు ఆదర్శం.. రేపటి తరానికి ఉజ్వల భవితవ్యం.
- ఉద్యమ కాలంలో ఉవ్వెత్తు తరంగం.
- తెలంగాణ కోసం సాగించిన త్యాగ నిరతి సొంతం.
- అభిమానం కేటీఆర్ అంతరంగం.. క్షణంలో స్పందించే నైజం.
- పిల్లలు కూడా అభిమానించే గొప్ప నాయకత్వం కేటీఆర్ సొంతం.
- కేటీఆర్ ను ఒక్క సారి కలిస్తే చాలు అదే స్ఫూర్తి అనుకునే యువతరం.
- స్కూల్ కు వెళ్లే పాప కూడా కేటీఆర్ ను కలిసిన గొప్ప సందర్భం.
- బోసి నవ్వుల అవ్వలు కూడా కేటీఆర్ లో చూసుకునే నవ్వుల ప్రపంచం.
- అందరితో కలిసి మనసారా నవ్వుకుంటూ కనిపించే నవ్వుల సామ్రాజ్యం.
- కల్మషం లేని ఆ నవ్వును కురిపించడం కూడా కేటీఆర్ ఒక వరం.
- ఆ అభిమానాన్ని పొందడం కూడా ఒక రకంగా అదృష్టం.
- ఇలా ప్రజలు మనసు గెలుచుకున్న నాయకత్వం కేటీఆర్ కు మాత్రమే సాధ్యం.
- నది ప్రవాహంలా అవాంతరాలను అవలీలాగా దాటే సాహసం.
- గల గల గోదారిలా అలవోకగా సమస్యలపై మాట్లాడగలిగే నేర్పరి తనం.
- ఒక్క నాడు జై తెలంగాణ అనని వాళ్లంతా కేటీఆర్ ను నిందిస్తుంటారు.
- ఇప్పటికి జై తెలంగాణ అనేందుకు నోరు రాని వాళ్లు నిందలేయాలని చూస్తుంటారు.
- రెండున్నరేళ్లలో ఒక్క ఇటుక కూడా పేర్చని వాళ్లు పెర్నాలు పెడుతుంటారు.
- కష్టం విలువ తెలియని వాళ్లు కూడా కేటీఆర్ ను తిట్టి పైచాచిక ఆనందం పొందాలనుకుంటారు.
- పండ్లున్న చెట్టుకే రాళ్ళ దెబ్బలు.. కష్టపడి పనిచేసే నాయకుడికే నిందలు.
- అడ్డంకులెన్ని ఎదురైనా విజనరి లీడర్లు అగరు.
- ప్రజల కోసమే కేటీఆర్ ఎల్లప్పుడూ ఆలోచిస్తుంటారు.

హైదరాబాద్, నేటిధాత్రి:

నిజంగానే కేటీఆర్ తెలంగాణ సోల్జర్. తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమ కారుడు. తెలంగాణ వచ్చే దాకా తెగించిన వీరుల్లో ఒకరు. ముందుండి నడిచిన నాయకుడు. తెలంగాణ సాధనలో శక్తి వంచన లేకుండా సాగిన పోరాట యోధుడు. కేసిఆర్ ఆలోచనలు అమలు చేస్తూ, ఉద్యమ కారులకు స్ఫూర్తిని రగిలించిన నాయకుడు.

4, 12లో




22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

నిష్పక్షపాత వార్తల నిజరూపం

తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 24-07-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 108 రూ॥ 6.00




## తెలంగాణలో ముదిరిన ధాన్యం రాజకీయం... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య క్రెడిట్ వార్




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- ధాన్య సేకరణ లక్ష్యాన్ని 43లక్షల మెట్రిక్ టన్నులకు పెంచిన కేంద్రం
- కోటాను 54.50 ఎల్ ఎంటీకి పెంచాలని కోరుతున్న రాష్ట్ర ప్రభుత్వం
- మిల్లింగ్ ప్రక్రియను ఆలస్యం చేస్తున్న రాష్ట్రం: కేంద్ర మంత్రులు
- ప్రభుత్వమిచ్చిన ధాన్యాన్ని అక్రమంగా అమ్ముకుంటున్న మిల్లర్లు




- రేషన్ బియ్యాన్ని పాలిష్ చేసి ప్రభుత్వానికే తిరిగి అధిక ధరకు అమ్ముతున్న మిల్లర్లు
- 300కు పైగా మిల్లుల్లో దాదాపు రూ.230 కోట్ల విలువైన సీఎంఆర్ ధాన్యం మాయం
- విజిలెన్స్ తనిఖీల్లో బయటపడ్డ వైనం
- రూ.వెయ్యికోట్ల మేర ధాన్యం కొనుగోళ్లలో అవినీతి: బీఆర్ ఎస్
- ధాన్యం రాజకీయ వ్యూహాలతో పార్టీలు

# కాంగ్రెస్ కొంప ముంచుతున్న మిల్లర్ల అక్రమాలు



విజిలెన్స్ తనిఖీలు



రేషన్ బియ్యం పాలిష్



రైతు సంఘాల ఆగ్రహం

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణలో కేంద్ర-రాష్ట్రాల మధ్య ధాన్యం రాజకీయం మళ్లీ ముదిరింది. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పంట దిగుబడి రావడం, కొనుగోలు కోటాల పెంపుదల అంశాలపై ఇరు ప్రభుత్వాల మధ్య క్రెడిట్ వార్ నడుస్తోంది. తెలంగాణ విజ్ఞప్తులు, బీజేపీ నేతల అభ్యర్థనల మేరకు కేంద్రం ధాన్యం సేకరణ లక్ష్యాన్ని 35 లక్షల మెట్రిక్ టన్నుల నుండి 43 లక్షల మెట్రిక్ టన్నులకు (అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నులు) పెంచుతూ ఆమోదం తెలిపింది. నిర్ణయంపై బీజేపీ నేతలు బండి సంజయ్, కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ "మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షమే" అని ప్రచారం చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం తాము సేకరించిన రికార్డు స్థాయి ధాన్యానికి తగినట్లుగా కోటాను ఇంకా (54.50ఎల్ఎంటీకి) పెంచాలని ఒత్తిడి తెస్తోంది. రబీ సీజన్‌లో రికార్డు స్థాయిలో 80.09 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, అదనపు సేకరణ వల్ల రాష్ట్ర ఖజానాపై దాదాపు రూ.16,446 కోట్ల ఆర్థిక భారం పడుతోందని రాష్ట్ర ప్రభుత్వం అంటోంది. కేంద్రం తన కోటాను పూర్తిగా సవరించాలని డిమాండ్ చేస్తోంది. కోటా పెంచినప్పటికీ, గత సీజన్లకు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)ను సకాలంలో ఎఫ్‌సీఐ (ఎఫ్‌సీఐ)కి అప్పగించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని, మిల్లింగ్ ప్రక్రియ ఆలస్యం చేస్తోందని కేంద్ర మంత్రులు ఆరోపిస్తున్నారు. ఇదిలావుండగా వందల కోట్ల రూపాయల విలువైన సీఎంఆర్ బియ్యాన్ని వి మిల్లర్లు మిల్లింగ్ చేయకుండా దారి మళ్లిస్తున్న ఉదంతాలు వరంగల్, నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లో విజిలెన్స్ దాడుల్లో బయటపడుతున్నాయి. ఇది ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. కేంద్ర-రాష్ట్రాల మధ్య నడుస్తున్న ఈ 'ధాన్యం రాజకీయం' కేవలం క్రెడిట్ గేమ్ మాత్రమే కాదు క్షేత్రస్థాయిలో మిల్లింగ్ లూప్‌హోల్స్‌ను సరిచేయడం, సకాలంలో ఎఫ్‌సీఐ కి బియ్యం చేర్చడం ద్వారానే రైతులకు నిజమైన లబ్ది చేకూరుతుంది.

### మిల్లర్ల దందా

ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా రైతుల నుండి మద్దతు ధరకు (ఎంఎస్‌పీ) ధాన్యాన్ని సేకరిస్తుంది. ఆ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి, తిరిగి బియ్యంగా మార్చి (సీఎంఆర్) భారత ఆహార సంస్థ(ఎఫ్‌సీఐ) కి లేదా సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌కు మిల్లర్లు అప్పగించాలి. కానీ క్షేత్రస్థాయిలో ఇందుకు పూర్తి విరుద్ధంగా జరుగుతోంది. ప్రభుత్వమిచ్చిన ధాన్యాన్ని మిల్లింగ్ చేయకుండానే, అధిక ధరలకు ప్రైవేటు వ్యాపారులకు లేదా పొరుగు రాష్ట్రాలకు మిల్లర్లు అమ్ముకుంటున్నారు. వరంగల్, సిరిసిల్ల వంటి ప్రాంతాల్లో ఫోర్జరీ చేసిన రవాణా పత్రాలు, నకిలీ వే బ్రిడ్జ రికార్డులతో ధాన్యం అప్పగించినట్లు కాగితాల్లో చూపిస్తున్నారు. రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, దాన్నే పాలిష్ పట్టి మళ్లీ ప్రభుత్వానికి సీఎంఆర్ (సీఎంఆర్) కింద అప్పగిస్తూ రెట్టింపు లాభాలు అర్జిస్తున్నారు. ఇటీవల తెలంగాణ వ్యాప్తంగా విజిలెన్స్ అధికారులు జరిపిన మెరుపు దాడుల్లో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగుచూశాయి. ఇక్కడి 300కు పైగా మిల్లుల్లో దాదాపు రూ.230 కోట్ల విలువైన సీఎంఆర్ ధాన్యం మాయమైనట్లు అధికారిక తనిఖీల్లో తేలింది. ఏళ్లు గడుస్తున్నా మిల్ల ర్లు ప్రభుత్వానికి బియ్యం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. మెదక్ (కుల్చారం)లోని ఒక ఆ గ్రో రైస్ మిల్లుపై జరిగిన దాడిలో ఏకంగా 3,029 మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వలు మాయమయినట్టు గుర్తించారు. దీని విలువ దాదాపు రూ.7.17 కోట్లు గా అధికారులు తేల్చా రు. సిరిసిల్లలో ఈ ధాన్యపు దందా రాజకీయ రంగు పులుముకుంది. ఒక ప్రముఖ కాంగ్రెస్ నేత పేరు విచారణలో తెరపైకి రావడంతో ప్రతిపక్షాలు ప్రత్యేక విచారణ సంఘం (సిట్) ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ మిల్లర్ల అవినీతి నెట్‌వర్క్ వెనుక బలమైన రాజకీయ శక్తుల హస్తం ఉందనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. గత పదేళ్లుగా అక్రమాలకు పాల్పడుతున్న మిల్లర్ల ఆస్తులను జప్తు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతుండగా, మిల్లర్లు అధికార పార్టీకి చెందిన ముఖ్య నేతలను ఆశ్రయించి 'సెటిల్‌మెంట్లకు' ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో దాదాపు రూ.1,000 కోట్ల మేర ధాన్యపు కొనుగోళ్లలో అవినీతి జరిగిందని, రైతులను దగా చేసి మిల్లర్లకు లాభం చేకూరుస్తున్నారని బీఆర్ఎస్ నేత జీవన్ రెడ్డి ఆరోపించారు. మరోవైపు బీజేపీ నేతలు కూడా కొనుగోళ్ల ఆలస్యం వెనుక మిల్లర్ల, అధికారుల కుమ్మక్కు ఉందని విమర్శిస్తున్నా రు.

### రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఖండన

అయితే ఈ ఆరోపణలను రైస్ మిల్లర్ల అసోసియేషన్ కొట్టిపారేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అస్పష్టమైన విధానాల వల్లే మిల్లింగ్ ఆలస్యమ వుతోందని వారి వాదన. డిఫాల్టర్ల నుంచి ప్రభుత్వం 25 శాతం బ్యాంక్ గ్యారెంటీని డిమాండ్ చేయడం, జరిమానాలు విధించడాన్ని తప్పుబడు తూ, ప్రభుత్వం తమకు ఇంకా రూ.1,500 కోట్ల మేర బకాయిలు చెల్లించాల్సి ఉందని, ఇలాగే వేధిస్తే భవిష్యత్ కొనుగోళ్లను బహిష్కరిస్తామని మిల్లర్లు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వాలు మారినా రైస్ మిల్లర్ల 'ధాన్యపు దందా'కు అడ్డుకట్ట పడకపోవడం వ్యవస్థలోని లోపాలను సూచిస్తోంది. నకిలీ ఎఫ్ఐఆర్‌లను కొట్టేయాలని మిల్లర్లు దాఖలు చేసిన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కూడా తిరస్కరించిన నేపథ్యంలో, ప్రభుత్వం కఠినంగా వ్యవహరిం చాల్సిన సమయం వచ్చింది. కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా, ప్రజాధనాన్ని లూటీ చేసిన ప్రతి ఒక్కరిపై క్రిమినల్ చర్యలు తీ సుకుని, రికవరీ చేస్తేనే భవిష్యత్తులో ఇటువంటి స్కామ్‌లకు అడ్డుకట్ట పడుతుంది.

### రాబోయే ఎన్నికలపై ప్రభావం

తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన ధాన్యం కొనుగోళ్ల వివాదం, రైస్ మిల్లర్ల అవినీతి స్కామ్ భవిష్యత్తులో జరగబోయే అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావాన్ని చూపనున్నది. తెలంగాణ జనాభాలో 60 శాతానికి పైగా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నారు. అందువల్ల, ఇక్కడ ఏ ఎన్నికలైనా గ్రామీణ ఓటర్లే గెలుపోటములను నిర్ణయిస్తారు. ప్రస్తుతం ధాన్యం అంశంపై మూడు ప్రధాన పార్టీలు భిన్న వ్యూహాలతో రంగంలోకి దిగాయి.

### కాంగ్రెస్: రికార్డు స్థాయి కొనుగోళ్ళు, అవినీతి మచ్చ

కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రబీ సీజన్‌లో రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, రైతు రుణమాఫీని విజయవంతంగా అమలు చేస్తున్నామని ఎన్నికల్లో ప్రచారానికి సిద్ధమవుతోంది. కానీ వరంగల్, సిరిసిల్ల వంటి ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకుల అండతోనే మిల్లర్లు అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీసే అవకాశం ఉంది. అందుకే ప్రభుత్వం డ్యామేజ్ కంట్రోల్ (నష్ట నివారణ) లో భాగంగా విజిలెన్స్ దాడులను తీవ్రం చేసి, మిల్లర్ల ఆస్తుల జప్తునకు ఆదేశాలిచ్చింది. తద్వారా తాము అవినీతికి వ్యతిరేకమనే సంకేతాన్ని ఓటర్లకు పంపాలని చూస్తోంది.

### బీఆర్ఎస్: గ్రామీణ ఓటర్లను ఆకట్టుకునే వ్యూహం

గత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో పట్టు కోల్పోయిన బీఆర్ఎస్, ఈ ధాన్య పు సంక్షోభాన్ని ప్రధాన రాజకీయ అస్త్రంగా మలచుకుం టోంది. దాదాపు రూ.1,000 కోట్ల మేర ధాన్యపు కొనుగోళ్లలో అవినీతి జరిగిందని, రైతులను ఐకేపీ కేంద్రాల్లో రోజుల తరబడి వేచి చూసేలా చేసి మిల్లర్లకు లాభం చేకూరుస్తున్నారని బీఆర్ఎస్ నేతలు క్షేత్రస్థాయిలో ఆందోళనలు చేపట్టారు. రాబోయే స్థానిక సంస్థల (సర్పంచ్, ఎంపీటీసీ) మరియు అసెంబ్లీ ఎన్నికల్లో ఈ అం శాన్ని గట్టిగా లేవనెత్తి మళ్లీ రైతులకు దగ్గరవ్వాలని గులాబీ దళం వ్యూహాలు రచిస్తోంది.

### బీజేపీ:కేంద్ర సాయాన్ని ఓట్లుగా మార్చుకునే వ్యూహం

తెలంగాణలో గత పార్లమెంట్ ఎన్నికల్లో సాధించిన భారీ విజయంతో రెట్టింపు ఉత్సాహంతో ఉన్న బీజేపీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పనిచేస్తోంది. తెలంగాణ విజ్ఞప్తి మేరకు కేంద్రం అదనంగా మరో 8 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు అనుమతి ఇవ్వడాన్ని బీజేపీ క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తోంది. "రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతుంటే, ప్రధాని మోదీ అదనపు కోటా ఇచ్చి ఆదుకున్నారు" అనే ప్రచారాన్ని గ్రామాల్లోకి తీసుకెళ్లడం ద్వారా ఓటుబ్యాంకును మరింత బలోపేతం చేసుకోవాలని చూస్తోంది.

### ఎన్నికలపై తక్షణ, దీర్ఘకాలిక ప్రభావం

రాష్ట్రంలో త్వరలో జరగబోయే పంచాయతీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ఈ 'ధాన్యం దందా' ప్రభావం స్పష్టంగా కనిపించనుంది. రైతులు సకాలంలో డబ్బులు అందక లేదా మిల్లర్ల వేధింపులకు గురైతే, అది అధికార పార్టీకి స్థానిక ఎన్నికల్లో ఎదురుదెబ్బగా మారే ప్రమాదం ఉంది. వరంగల్, క రీంనగర్, నిజామాబాద్ వంటి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో రైస్ మిల్లులు ఎక్కువ. ఇక్కడే స్కామ్‌లుఎక్కువగా వెలుగుచూస్తున్నాయి. దీంతో ఈ జిల్లాల్లోని సుమారు 30 నుండి 40 అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థుల గెలుపోటములను ఈ రైతాంగ అసంతృప్తి శాసించనుంది. సాధారణంగా ఎన్నికల్లో అభ్యర్థులకు రైస్ మిల్లర్లు భారీగా నిధులు సమకూరుస్తారు. ఇప్పుడు ప్రభుత్వం వారిపై విజిలెన్స్‌కత్తి ఝుళిపిస్తుండటంతో, రాబోయే ఎన్నికల్లో మిల్లర్ల లాబీ ఏ పార్టీకి అండగా నిలుస్తుందనేది ఆసక్తికరంగా మారింది. తెలంగాణ రాజకీయాల్లో కుల సమీకరణాల కంటే 'రైతు సమీకరణాలు' ఎల్లప్పుడూ బలంగా పనిచేస్తాయి. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్ ఉచిత విద్యుత్ నినాదంతో, మలిదశలో కేసీఆర్ రైతుబంధు పథకంతో అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ తెచ్చిన రుణమాఫీకి, ఈ మిల్లర్ల స్కామ్ మచ్చగా మారకుండా చూసుకోవడంపైనే ఆ పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. కేంద్ర-రాష్ట్రాల మధ్య నడుస్తున్న ఈ 'ధాన్యం దందా' రాజకీయం కేవ లం మాటల యుద్ధానికే పరిమితం కాకుండా, రాబోయే ఎన్నికల బ్యాలెట్ బాక్సులను బద్దలు కొట్టేంత శక్తిని కలిగి ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.

### రైతు సంఘాల ఆగ్రహం

తెలంగాణలో మళ్లీ రాజుకున్న ధాన్యం కొనుగోళ్ల వివాదం, రైస్ మిల్లర్ల సీఎంఆర్ కుంభకోణంపై రాష్ట్రంలోని వివిధ రైతు సంఘాల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో విజిలెన్స్ దాడుల్లో వందల కోట్ల రూపాయల ధాన్యం మాయమైనట్లు తేలడంపై అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్), తెలంగాణ రైతు సంఘం మరియు ఇతర స్వతంత్ర రైతు ఐక్యవేదికలు తీవ్రంగా స్పందించాయి. ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో క్వింటాల్ ధాన్యానికి 4 నుండి 6 కిలోల వరకు 'తరుగు' (నష్టం) పేరుతో మిల్లర్లు అక్రమంగా కటింగ్ చేస్తున్నారని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తున్నా, ఈ తరుగుల వల్ల రైతులకు క్వింటాల్‌కు రూ.100 నుండి రూ.150 వరకు నష్టం వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోటాల పెంపుపై 'క్రెడిట్ వార్' నడుపుతున్నాయే తప్ప, ధాన్యం అప్పగించిన రైతులకు 15 రోజుల్లోగా డబ్బులు జమ చేయాలనే నిబంధనను పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. విజిలెన్స్ దాడుల్లో కేవలం చిన్న చిన్న మిల్లులపైనే చర్యలు తీసుకుంటున్నారని, వరంగల్, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో వందల కోట్లు స్వాహా చేసిన 'పెద్ద తిమింగలాల' జోలికి అధికారులు వెళ్లడం లేదని, దీని వెనుక పౌరసరఫరాల శాఖ అధికారుల హస్తం ఉందని ఆరోపిస్తున్నారు.

### రైతుసంఘాల డిమాండ్లు

మిల్లర్ల అవినీతిపై సిట్టింగ్ జడ్జితో లేదా ప్రత్యేక విచారణ కమిటీ (సిట్)తో సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమాలకు పాల్పడిన మిల్లర్ల లైసెన్సులను రద్దు చేసి, వారిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని తెలంగాణ రైతుసంఘం డిమాండ్ చేస్తోంది. డిజిటల్ వే బ్రిడ్జుల (తూకం యంత్రాలు) ను ఐకేపీ కేంద్రాల్లోనే ఏర్పాటు చేయాలని, మిల్లర్ల ప్రమేయం లేకుండా ప్రభుత్వమే నేరుగా మిల్లింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేలా దీర్ఘకాలిక ప్రణాళికలు రచించాలని రైతు స్వరాజ్య వేదిక కోరు తోంది. కేంద్రం అదనంగా అనుమతించిన 8 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణను తక్షణమే ప్రారంభించాలని, గిట్టుబాటు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీని ప్రతి గింజకూ వర్తింపజేయాలని అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) డిమాండ్ చేస్తోంది. ప్ర భుత్వం కేవలం ప్రకటనలకే పరిమితమై, క్షేత్రస్థాయిలో మిల్లర్ల బినామీ దందాను అదుపు చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు సిద్ధమవుతున్నట్లు రైతు సంఘాలు హెచ్చరించాయి. తరుగుల దోపిడీని నిరసిస్తూ ఉమ్మడి వరంగల్, కరీంనగర్, నల్గొండ జిల్లాల్లో కలెక్టరేట్ల ఎదుట ధర్నాలకు పిలుపునిచ్చారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా కేవలం ఓట్ల రాజకీయాల కోసం ధాన్యాన్ని వాడుకుంటున్న పార్టీల నేతలను గ్రామాల్లోకి రానివ్వబోమని హెచ్చరిస్తున్నారు. ఇది రాబోయేస్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి గండంగా మారే అవకాశం ఉంది. "ధాన్యం పండించేవాడు ఒకడైతే.. దాన్ని కాగితాల్లో మాయం చేసి కోట్లు సంపాదించేవాడు ఇంకొకడు" అన్నట్లుగాతయారైంది నేటి పరిస్థితి. రైతు సంఘాల స్పందనను బట్టి చూస్తే, క్షేత్రస్థాయిలో రైతాంగం కేవలం ప్రభుత్వం ఇచ్చే రుణమాఫీతో సంతృప్తి చెందడం లేదని, తమ కష్టానికి దక్కాల్సిన పూర్తి ప్రతిఫలం మిల్లర్ల పాలు కాకుండా పారదర్శకమైన వ్యవస్థను కోరుకుంటున్నారని స్పష్టమవుతోంది. ఈ ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వం గుర్తించి తక్షణ చర్యలు తీసుకుంటేనే వ్యవస్థలో మార్పు సాధ్య మవుతుంది.

TQRCG


మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



22ND ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్తా పత్రిక



శుక్రవారం 24-07-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 108 రూ॥ 6.00




# గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ

## గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది బలి



- పేరు మార్చుకుని పరీక్షల కాంట్రాక్ట్ పొందింది
- గ్లోబరీనా తప్పిదాలకు కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి
- ధర్మేంద్ర రాజీనామాను బిఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయదు
- బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే
- సర్ ప్రక్రియలో ఎస్సీఎస్టీ, ఓట్లు తొలగించే కుట్ర
- అందుకే అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నాం
- ఓటు లేకపోతే పథకాలు పోతాయని హెచ్చరిక
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, నేటిధాత్రి:
గ్లోబరీనా సంస్థ ముమ్మాటికీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బినామీ సంస్థేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఆరోపించారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ, గ్లోబరీనా సంస్థ చేసిన తప్పిదాల వల్ల 27 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, అనంతరం అదే సంస్థ పేరు మార్చుకుని మళ్లీ పరీక్షల నిర్వహణ కాంట్రాక్టులు పొందిందని ఆరోపించారు. నీట్ పరీక్షల కుంభకోణానికి కూడా ఈ సంస్థతో సంబంధాలున్నాయని పేర్కొంటూ, విద్యార్థుల మృతికి నైతిక బాధ్యత వహించి కేటీఆర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని వ్యాఖ్యానించిన సీఎం, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను బీఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయడం లేదని ప్రశ్నించారు. దీంతో బీఆర్ఎస్, బీజేపీ మధ్య ఉన్న రాజకీయ సంబంధాలు బయటపడుతున్నాయని ఆరోపించారు.

కేటీఆర్ జన్మదినంపై స్పందిస్తూ, "కేటీఆర్ పుట్టినరోజు దావత్ ఇస్తాడో అడగాలి. అయితే ఆయన ఇచ్చే దావత్ నేను తీసుకోలేనేమో... ఆయనవి అన్నీ వేరే పార్టీలు" అంటూ వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావుపై కూడా విమర్శలు గుప్పిస్తూ, "హరీశ్‌రావు అంత గొప్ప నాయకుడైతే మంత్రి పదవి నుంచి ఎందుకు తొలగించారు?" అని ప్రశ్నించారు. మేడిగడ్డ అంశంపై మాట్లాడకుండా కన్నెపల్లి పంప్‌హౌస్ గురించి మాత్రమే బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని, మేడిగడ్డ గురించి మాట్లాడితే ప్రజలు చెప్పులతో కొడతారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డను నిర్మించింది, దెబ్బతీసింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆరోపించారు.

### ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లే లక్ష్యం

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లోనే ఉండాలని తాను సూచించినట్లు సీఎం తెలిపారు. ఎస్ఐఆర్ రాజకీయ నాయకులది కాదని, ప్రజల హక్కులకు సంబంధించిన ప్రక్రియ అని స్పష్టం చేశారు. బీజేపీ కుట్రపూరితంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, పేదల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో అమాయకుల ఓట్లు తొలగిపోయే ప్రమాదం ఉందని, అందుకే ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

"ఓటు హక్కు లేకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందవు. ఓటు లేకపోతే గుర్తింపు ఉండదు. ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని సీఎం పేర్కొన్నారు.

### 70 శాతం ఎస్ఐఆర్ పూర్తి

రాష్ట్రంలో ఇప్పటివరకు 70 శాతం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పూర్తయిందని సీఎం తెలిపారు. ఓట్లు అక్రమంగా తొలగించకుండా ఉండేందుకు బీఎల్‌వోలను ప్రత్యేకంగా నియమించామని చెప్పారు. గతంలో జీహెచ్ఎంసీ పరిధిలో వేలాది ఓట్లు తొలగించారని, అప్పట్లో కాంగ్రెస్ కోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం కూడా తీవ్రంగా స్పందించిందని గుర్తుచేశారు.

### హైడ్రా, కాళేశ్వరం, ఇందిరమ్మ ఇళ్లపై స్పందన

హైడ్రా సమర్థంగా పనిచేస్తోందని, ఇప్పటికే భారీ మొత్తంలో ప్రభుత్వ భూములు, ఆస్తులను స్వాధీనం చేసుకుందని సీఎం తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారని, అవినీతి కారణంగానే అప్పట్లో హరీశ్‌రావును కొంతకాలం మంత్రి పదవి నుంచి దూరంగా ఉంచారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పేదలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని, గతంలో బీఆర్ఎస్ నాయకులు ఇళ్లను దళారులకు అమ్ముకున్నారని విమర్శించారు. జన్వాడ ఫామ్‌హౌస్ భూములపై కేటీఆర్ స్వయంగా విచారణ కోరాలని సవాల్ విసిరారు.

# పేపర్ లీక్ కేసులకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు

- త్వరితగతిన కఠిన శిక్షలు.. విద్యార్థుల భవిష్యత్తుకు పూర్తి రక్షణ: ప్రధాని మోదీ
- ఎక్స్ వేదికగా ప్రకటన్న బాధ్యులపై వేగవంతమైన విచారణకు ఆదేశాలు్న యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడిన వారిని వదిలిపెట్టేది లేదని స్పష్టం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా కొనసాగుతున్న నిరసనల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. పేపర్ లీక్ కేసుల విచారణను వేగవంతం చేసి, నిందితులకు త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన గురువారం ఎక్స్ వేదికగా ప్రకటించారు.


పేపర్ లీక్ ఘటనల్లో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ప్రధాని స్పష్టం చేశారు. ఈ మేరకు అవసరమైన అన్ని చర్యలను వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటం కేంద్ర ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని పేర్కొన్న ప్రధాని, "మన యువత సంక్షేమం, వారి భవిష్యత్తు కంటే ముఖ్యమైనది మరొకటి లేదు. యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం" అని పేర్కొన్నారు. పేపర్ లీక్ కేసుల్లో నిందితులకు త్వరగా శిక్షలు పడేలా ప్రత్యేక న్యాయ వ్యవస్థను బలోపేతం చేస్తామని, విద్యార్థుల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం వరుస చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

# 'విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసిందే బీజేపీ'

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే: రాహుల్ గాంధీ, ఎస్‌జేపీ
- ప్రధాని ట్వీట్‌పై విపక్షాల ఘాటు స్పందన్న ఉద్యమం ఆగదని స్పష్టం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై దేశ రాజధాని ఢిల్లీలో నిరసనలు కొనసాగుతున్న వేళ ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటనపై విపక్షాలు తీవ్రంగా స్పందించాయి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటు ప్రకటన ఒక్కటే సరిపోదని, ముందుగా రాజకీయ బాధ్యత వహించాలని డిమాండ్ చేశాయి.

లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ స్పందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని ఆరోపించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని, విద్యార్థులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్‌కు పాల్పడిన అసలు దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, కేవలం ప్రకటనలతో సమస్య పరిష్కారం కాదని రాహుల్



గాంధీ పేర్కొన్నారు. మరోవైపు ఎస్‌జేపీ కూడా ప్రధాని ప్రకటనపై స్పందిస్తూ, మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. విద్యార్థులపై జరిగిన పోలీసు దాడులపై కూడా విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరింది. తమ డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని విరమించబోమని, విద్యార్థుల న్యాయం కోసం పోరాటం కొనసాగుతుందని ఎస్‌జేపీ స్పష్టం చేసింది.

# పేరు మార్చుకుని పెత్తనం చేస్తున్న గ్లోబరీనా

- కేటీఆర్‌తో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయన్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్



హైదరాబాద్, నేటిధాత్రి:
గ్లోబరీనా సంస్థ పేరు మార్చుకుని ఇప్పటికీ కార్యకలాపాలు కొనసాగిస్తోందని, ఆ సంస్థతో కేటీఆర్‌కు ప్రత్యక్ష సంబంధాలు న్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఆరోపించారు. ఆ సంస్థ నిర్మించిన ఫామ్‌హౌస్‌లోనే కేటీఆర్ నివసించారని, సంస్థకు సంబంధించిన భూములు కూడా ఆయన ఆధీనంలో ఉన్నాయని పేర్కొన్నారు. 2019లో ఇంటర్ పరీక్షల నిర్వహణకు గ్లోబరీనా సంస్థకు అక్రమంగా టెండర్లు కేటాయించారని, ఆ సంస్థపై జేఎన్‌టీయూ హైదరాబాద్, జేఎన్‌టీ యూ కాకినాడలో కేసులు నమోదైనా అప్పటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణలో జరిగిన లోపాల కారణంగా 27 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, దీనిపై కేటీఆర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదని పేర్కొన్న ఆయన, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని కూడా బీఆర్ఎస్ ఖండించలేదన్నారు. బీజేపీని ప్రశ్నించే ధైర్యం లేని పార్టీ ఇప్పుడు విద్యార్థుల పేరుతో మహాధర్నా చేయడం రాజకీయ నాటకమని విమర్శించారు. కొత్త పేరుతో మరో సంస్థను ఏర్పాటు చేసి సీబీఎస్ఈతో కూడా వ్యవహారాలు కొనసాగిస్తున్నారని ఆరోపించిన బల్మూర్ వెంకట్, నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కూడా కేటీఆర్ పాత్రపై అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే అత్యధిక పేపర్ లీకేజీలు జరిగాయని విమర్శించారు.

కేటీఆర్ జన్మదిన వేడుకలపై స్పందిస్తూ, పుట్టినరోజు కోసం ముందుగానే దుబాయ్ వెళ్లి సినీ పరిశ్రమకు చెందిన కొందరితో వేడుకలు జరుపుకున్నారని, తిరిగి వచ్చిన తర్వాత విద్యార్థుల పేరుతో రాజకీయ డ్రామా మొదలుపెట్టారని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవద్దని సూచించారు.



# సేవే కేటీఆర్ జన్మదిన సందేశం




- కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని 'గిఫ్ట్ ఏ స్మైల్' సేవా కార్యక్రమం
- పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందలాది మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ
- బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పోచంపల్లి ఫౌండేషన్ నిరంతరం పనిచేస్తోంది

హైదరాబాద్, నేటిధాత్రి:
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినం (జూలై 24) పురస్కరించుకుని ప్రతి ఏడాది నిర్వహించే "గిఫ్ట్ ఏ స్మైల్" సేవా కార్యక్రమం ఈసారి కూడా ఘనంగా జరిగింది. హైదరాబాద్‌లోని సత్యసాయి కన్వెన్షన్ సెంటర్ వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాసనమండలిలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలోని పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వయంగా మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొని లబ్ధిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్, జన్మదిన వేడుకలను కేక్‌లు కట్ చేయడం, ఆర్భాటంగా జరుపుకోవడం కంటే సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం బీఆర్ఎస్ సంస్కృతి అని పేర్కొన్నారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలను నిలబెట్టుకునేలా చేయడం నిజమైన సామాజిక బాధ్యత అని అన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు, వారి ఆర్థిక స్వావలంబన కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు.

శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఏడాది కేటీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పోచంపల్లి ఫౌండేషన్ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. కుట్టు మిషన్ల పంపిణీ ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందడంతో పాటు తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవగలరనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు.

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ, కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఎప్పటికప్పుడు ప్రజా సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ముందుకు సాగుతోందన్నారు. పుట్టినరోజును సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం ద్వారా కుటుంబాలు, గ్రామాలు, సమాజం మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో కుట్టు మిషన్లు అందుకున్న మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధి అవకాశాలు పెరిగి కుటుంబ పోషణకు ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ పోచంపల్లి ఫౌండేషన్‌కు, కేటీఆర్‌కు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి, అరూరి రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, పండ్ల పంపిణీ, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ, వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక బాధ్యతను చాటుతున్నారని నాయకులు తెలిపారు. అదే స్ఫూర్తితో నిర్వహించిన ఈ "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం మహిళల జీవితాల్లో చిరునవ్వులు నింపే ఒక గొప్ప సామాజిక సేవా కార్యక్రమంగా నిలిచిందని వారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, మహిళా విభాగం నాయకులు, యువజన విభాగం కార్యకర్తలు, పోచంపల్లి ఫౌండేషన్ సభ్యులు, వందలాది మంది లబ్ధిదారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ లీగల్ నోటీసులు




హైదరాబాద్, నేటిధాత్రి:
సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు జారీ చేశారు. గ్లోబరీనా సంస్థ అంశంలో రేవంత్ రెడ్డి చేసిన అసత్య ఆరోపణలపై 48 గంటల్లో బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రేవంత్ రెడ్డి మీడియాలో తప్పుడు ప్రచారం చేశాడని.. 48 గంటల్లోగా క్షమాపణ చెప్పకుంటే సివిల్, క్రిమినల్ చర్యలతో పాటు పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు.

## "కేటీఆర్" 50 ఏళ్ల పుట్టినరోజు వసంతానికి "నేటిధాత్రి" అందిస్తున్న శుభాకాంక్షలు



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

నేటిధాత్రి ఎక్స్‌క్లూసివ్ exclusive

# తెలంగాణ సోల్జర్.. పొలిటికల్ ఫైటర్!



## నిండు గుణం, నిండైనా వ్యక్తిత్వం



ప్రజా నాయకుడు కేటీఆర్...

తెలంగాణ ఉద్యమ నాయకుడు

మూసి బాధితులకు అండగా కేటీఆర్

ప్రజాభిమాని కేటీఆర్

ప్రతి ముసలవ్వకు మనవడుగా కేటీఆర్

సింగరేణి కార్మికులతో కేటీఆర్

కరోనాకాలంలో అండగా కేటీఆర్

ప్రతి తల్లికి పెద్ద కొడుకుగా కేటీఆర్

తెలంగాణ యువతతో కేటీఆర్

హైదరాబాద్ అభివృద్ధి

పారిశుద్ధ కార్మికులతో కేటీఆర్

హైదరాబాద్ ఐటీ రంగం

వరద బాధితులకు అండగా కేటీఆర్

రైతులకు అండగా కేటీఆర్..

కేటీఆర్ ప్రచారంలో ప్రభంజనమే

ప్రజా నాయకుడు కేటీఆర్

కంటివెలుగులో

తెలంగాణ నెంబర్ వన్ : సూపర్ స్టార్

జై తెలంగాణ జై కేసీఆర్, కేటీఆర్ అంటూ పెళ్లికూతురు నినాదం

ఖమ్మం వెలుగుమట్ల బాధితులకు అండగా కేటీఆర్

హరితహారం లో

రైతు నేస్తం కేటీఆర్

కేటీఆర్ తో సెల్ఫీ కావాలి: జనం

- మంచి తనానికి ప్రతి రూపం..మహోన్నత ఆశయ కర్తవ్యం.
- తెలంగాణ ను అన్ని రకాలుగా ముందుంచాలన్న తపనకు నిర్వచనం.
- పారిశ్రామిక రంగాన్ని పరుగులెత్తించిన పాలనా ప్రగతి చక్రం.
- పదేళ్లలో హైదరాబాద్ రూపు రేఖలు మార్చిన ఆకుంటిత దీక్షకు నిలువెత్తు సాక్ష్యం.
- సాహసం సిద్ధాంతం.. సోదర భావం కేటీఆర్ వ్యక్తిత్వం.
- మానవత్వానికి సంకేతం.. మనసున్న మనిషిగా సేవా దృక్పధం.
- యువతకు ఆదర్శం.. రేపటి తరానికి ఉజ్వల భవితవ్యం.
- ఉద్యమ కాలంలో ఉవ్వెత్తు తరంగం.
- తెలంగాణ కోసం సాగించిన త్యాగ నిరతి సొంతం.
- అభిమానం కేటీఆర్ అంతరంగం.. క్షణంలో స్పందించే నైజం.
- పిల్లలు కూడా అభిమానించే గొప్ప నాయకత్వం కేటీఆర్ సొంతం.
- కేటీఆర్ ను ఒక్క సారి కలిస్తే చాలు అదే స్ఫూర్తి అనుకునే యువతరం.
- స్కూల్ కు వెళ్లే పాప కూడా కేటీఆర్ ను కలిసిన గొప్ప సందర్భం.
- బోసి నవ్వుల అవ్వలు కూడా కేటీఆర్ లో చూసుకునే నవ్వుల ప్రపంచం.
- అందరితో కలిసి మనసారా నవ్వుకుంటూ కనిపించే నవ్వుల సామ్రాజ్యం.
- కల్మషం లేని ఆ నవ్వును కురిపించడం కూడా కేటీఆర్ ఒక వరం.
- ఆ అభిమానాన్ని పొందడం కూడా ఒక రకంగా అదృష్టం.
- ఇలా ప్రజలు మనసు గెలుచుకున్న నాయకత్వం కేటీఆర్ కు మాత్రమే సాధ్యం.
- నది ప్రవాహంలా అవంతరాలను ఆవలిలాగా దాటే సాహసం.
- గల గల గోదారిలా అలవోకగా సమస్యలపై మాట్లాడగలిగే నేర్పరి తనం.
- ఒక్క నాడు జై తెలంగాణ అనని వాళ్లంతా కేటీఆర్ ను నిండిస్తుంటారు.
- ఇప్పటికి జై తెలంగాణ అనేందుకు నోరు రాని వాళ్లు నిందలేయాలని చూస్తుంటారు.
- రెండున్నరేళ్లలో ఒక్క ఇటుక కూడా పేర్చని వాళ్లు పెర్నాలు పెడుతుంటారు.
- కష్టం విలువ తెలియని వాళ్లు కూడా కేటీఆర్ ను తిట్టి పైచాచిక ఆనందం పొందాలనుకుంటారు.
- పండ్లున్న చెట్టుకే రాళ్ళ దెబ్బలు.. కష్టపడి పనిచేసే నాయకుడికే నిందలు.
- అడ్డంకులెన్ని ఎదురైనా విజనరి లీడర్లు అగరు. -ప్రజల కోసమే కేటీఆర్ ఎల్లప్పుడూ ఆలోచిస్తుంటారు.


12 లో




22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక


శుక్రవారం 24-07-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 108 రూ॥ 6.00







# కేంద్రానికి కంటిలో నలుసులా కాక్రోచ్ ఉద్యమం




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888












- ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు విపక్షాల యత్నం
- ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా లక్ష్యంగా ఉద్యమం
- విద్యామంత్రికి అండగా ప్రభుత్వం
- ఉద్యమం అణచివేతకు కేంద్రం ద్విముఖ వ్యూహం
- రాబోయే రాష్ట్రాల ఎన్నికల్లో లబ్ది పొందేందుకు విపక్షాల తంటాలు
- పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు అస్త్రం
- విపక్షాల ఒత్తిడికి తలగ్గడానికి సిద్ధంగాలేని ప్రభుత్వం
- ఇప్పటికే అన్ని చర్యలు తీసుకున్నామని ప్రచారం
- ఉద్యమం వెనుక విదేశీ శక్తులు వున్నాయని కేంద్రం ప్రచారం








హైదరాబాద్, నేటిధాత్రి: దేశ రాజధాని ఢిల్లీ వీధులు మరోసారి యువగర్జనతో రగిలిపోయాయి. కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చిన 'చలో సంసద్' మార్చ్, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలి రోజే దేశవ్యాప్త దఅష్టిని ఆకర్షించింది. కేవలం జంతర్ మంతర్ ధర్నాగా ప్రారంభం కావాల్సిన ఈ నిరసన, అకస్మాత్తుగా పార్లమెంట్ ముట్టడిగా మారడం వెనుక దేశ విద్యా వ్యవస్థలోని లోపాలు, రాజకీయ వ్యూహాలు మరియు విద్యార్థుల సంచిత నిరాశ దాగి ఉన్నాయి. గత యూపీఏహయాంలోనూ పెద్ద ఎత్తున స్కామ్‌లు, లీకేజీలు జరిగిన మాట వాస్తవమే అయినప్పటికీ, ప్రస్తుత నిరసనలకు బలమైన సమకాలీన కారణాలు ఉన్నాయి. జూన్ 2026 లో కేంద్ర ప్రభుత్వం నీట్ పున్ణపరీక్షను నిర్వహించి, కొందరిని అరెస్ట్ చేసినప్పటికీ విద్యార్థుల్లో అసంతఅప్తి చల్లారలేదు. జూలై 2026 ఫలితాల అనంతరం వెలుగులోకి వచ్చిన ఓఎంఆర్ రెస్పాన్స్ షీట్ల తారుమారు వివాదం, లీకేజీల వ్యాప్తిని అడ్డుకోవడానికి ప్రభుత్వం టెలిగ్రామ్ యాప్‌పై ఆంక్షలు విధించాల్సి రావడం వ్యవస్థలోని తాజా లోపాలను ఎండగట్టాయి. కేవలం 'తాత్కాలిక పూరక చర్యలు' కాకుండా, పేపర్ లీక్ బాధితులకు నష్టపరిహారం, పారదర్శకతతో కూడిన 'ఎగ్జామ్ మేనిఫెస్టో' చట్టాన్ని తేవాలన్నదే నిరసన కారుల ప్రధాన డిమాండ్. ప్రారంభంలో ఈ కార్యక్రమం జంతర్ మంతర్ వద్ద శాంతియుత ధర్నాగానే ప్లాన్ చేశారు. అయితే, రెండు ప్రధాన పరిణామాలు దీనిని 'చలో సంసద్'గా మార్చాయి. మొదటిది పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యే రోజే ముట్టడికి యత్నిస్తే దేశవ్యాప్త ఒత్తిడి పెరుగుతుందని భావించడం. రెండవది గత 21 రోజులుగా దీక్ష చేస్తున్న పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు బలవంతంగా ఆసుపత్రికి తరలించడంతో విద్యార్థి లోకం ఆ గ్రహించింది. దీనిని"రెండవ స్వాతంత్ర్య పోరాటం"గా అభివర్ణిస్తూ పార్లమెం ట్ వైపు దూసుకెళ్లారు. నిరసనకారుల మరియు ప్రతిపక్షాల ఏకైక డిమాండ్ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా! ఒడిశా ఎన్నికల్లో (2024) బిజెపిని చారిత్రాత్మక విజయతీరాలకు చేర్చిన బలమైన వ్యూహకర్తగా ఆయనకు పార్టీలో తిరుగులేని ఇమేజ్ ఉంది. అయితే, "కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు కంటే బీజేపీకి ఒడిశా రాజకీయాలే ఎక్కువయ్యాయా?" అని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. లీకేజీలను ప్రారంభంలో తోసిపుచ్చడం, ఎన్టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) వైఫల్యాలపై నైతిక బాధ్యత వహించకపోవడంతో ఆయన నిరసనకారుల ప్రధాన లక్ష్యంగా మారారు. ఈ ఉద్యమం స్వతంత్రంగా, సోషల్ మీడియా,యువత మద్దతుతో ప్రారంభమైనప్పటికీ, దీని వెనుక రాజకీయ ప్రయోజనాల కో సం ప్రతిపక్షాలు గట్టిగానే ప్రయత్నిస్తున్నాయి. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే గతంలో ఆ మ్ ఆద్మీ పార్టీ సోషల్ మీడియా టీమ్‌లో పనిచేయడం, మనీష్ సిసోడియా, అతిషి వంటి నేతలు ప్రత్యక్షంగా నిరసనల్లో పాల్గనడం దీనికి బలం చేకూర్చింది. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దీనికి పూర్తి మద్దతు ప్రకటించగా, లెఫ్ట్ పార్టీల అనుబంధ విద్యార్థి సంఘాలు జన సమీకరణలో కీలక పాత్ర పోషించాయి.

## విపక్షాల వ్యూహం

'చలో సంసద్' ఉద్యమం ఒక విద్యాసంబంధిత సమస్యగా కనిపించినప్పటికీ, దీని వెనుక దేశంలోని అగ్ర రాజకీయ పార్టీల మధ్య తీవ్రస్థాయి వ్యూహాత్మక యుద్ధం నడుస్తోంది. కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన 'చలో సంసద్' ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు వెలుపల నుండి గట్టి మద్దతు ఇస్తూ, దీనిని పార్లమెంట్‌లో అధికార పక్షాన్ని నిలదీయడానికి ఒక ప్రధాన రాజకీయ అస్త్రంగా మార్చుకున్నాయి. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ ఉద్యమానికి, విద్యార్థుల డిమాండ్లకు పూర్తి మద్దతు ప్రకటించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజే, నీట్ అక్రమాలపై తక్షణమే చర్చ జరపాలని కాంగ్రెస్ ఎంపీలు లోక్‌సభ మరియు రాజ్యసభల్లో పట్టుబట్టారు. నిరసనల ప్రారంభ సమయంలో కాంగ్రెస్ పర్యావరణానికి చెందిన ఒక వర్గం, విద్యార్థులు స్వతంత్రంగా కాకుండా ఇప్పటికే ఉన్న ప్రధాన ప్రతిపక్ష పార్టీల ద్వారా పోరాడాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఉద్యమ తీవ్రతను చూసి కాంగ్రెస్ శ్రేణులు విద్యార్థుల పక్షాన నిలిచాయి. సీపీఐ, సీపీఐ-ఎం వంటి వామపక్షాల ప్రముఖ నేతలు జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న నిరసనల్లో స్వయంగా పాల్గన్నారు. లెఫ్ట్ పార్టీలకు అనుబంధంగా ఉండే ఎస్.ఎఫ్.ఐ , ఐసా వంటి విద్యార్థి సంఘాలు ఈ 'చలో సంసద్' మార్చ్‌లో పెద్ద ఎత్తున పాల్గని, జన సమీకరణలో కీలక పాత్ర పోషించాయి. ఆమ్ ఆద్మీ పార్టీ , సమాజ్‌వాదీ పార్టీ , తఅణ మూల్ కాంగ్రెస్ లతో పాటు లెఫ్ట్ పార్టీలు ఈ ప్రచారానికి బహిరంగంగా మద్దతుగా నిలిచాయి. ఇండియా కూటమిలోని ప్రతిపక్షాలు ఈ విద్యార్థుల ఆగ్రహాన్ని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక శక్తివంతమైన ప్రజా చైతన్య అస్త్రంగా మార్చుకోవాలని చూస్తున్నాయి. త్వరలో వివిధ రాష్ట్రాల్లో జరుగబోయే కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను దఅష్టిలో ఉంచుకుని కాంగ్రెస్, ఆప్ , వామపక్షాలు ఈ ఉద్యమానికి భుజం కాశాయి. యువ ఓటర్లను ఆకట్టుకోవ డానికి ఇంతకంటే పెద్ద అవకాశం దొరకదనేది ప్రతిపక్షాల వ్యూహం. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీ ప్కే గత పాత 'ఆప్' సోషల్ మీడియా బ్యాక్‌గ్రౌండ్ ఈ నిరసనను డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో వైరల్ చేయడానికి ఉపయోగపడిందనేది బహిరంగ రహస్యం. జంతర్ మంతర్ వద్ద సీజేపీ నిరసనలకు మద్దతుగా ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేతలు సంజయ్ సింగ్, మనీష్ సిసోడియా మరియు అతిషి స్వయంగా హాజరయ్యారు. ఈ ఉద్యమం పూర్తిగా ఆమ్ ఆద్మీ పార్టీ సఅష్టించింది కాకపోయినప్పటికీ, దేశ రాజధానిలో ఇంత పెద్ద ఎత్తున యువత రోడ్లపైకి రావడం మరియు పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండటంతో, రాజకీయ ప్రయోజనం కోసం, కేంద్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడానికి ఆప్ ఈ అవకాశాన్ని గట్టిగానే వాడుకుంటోంది. నిరసనకారులు మాత్రం తాము ఏ రాజకీయ పార్టీ జెండాలను వాడబోమని, కేవలం జాతీయ జెండాతోనే శాంతియుతంగా నిరసన తెలుపుతామని స్పష్టం చేస్తున్నది. మరోవైపు, ఈ నిరసన వెనుక ప్రతిపక్షాల రాజకీయ ఎజెండా మరియు కుట్ర దాగి ఉందంటూ అధికార బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ వంటి నేతలు విమర్శ లు గుప్పించారు. గతంలో రైతు ఉద్యమం వంటి పెద్ద నిరసనలు ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాయి. ఇప్పుడు విద్యార్థుల ఉద్యమం అంతటి తీవ్రరూపం దాల్చకుండా చూసేందుకే జె.పి. న డ్డా వంటి సీనియర్ నేతను రంగంలోకి దించి చర్చల ప్రక్రియకు అధికారపక్షం తెరలేపింది. అ యితే, ధర్మేంద్ర ప్రధాన్‌ను ఒడిశా పొలిటికల్ హీరోగా భావించడం వల్లే ఆయనపై చర్యలకు బీజేపీ వెనకాడుతోంది. "కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు కంటే బీజేపీకి ఒడిశాలో తమ రాజకీ య స్థానాన్ని కాపాడుకోవడమే ఎక్కువైందా?" అని నిరసనకారులు ప్రశ్నిస్తున్నారు. లీకేజీల వల్ల తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై దేశవ్యాప్తంగా పలువురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ బాధిత కుటుంబాల పట్ల, తల్లిదండ్రుల పట్ల విద్యాశాఖ మంత్రి కనీస సానుభూతి చూపలేదని, దీన్ని ఒక జాతీయ సంక్షోభంలా పరిగణించడం లేదని ఆందోళనకారులు ఆరోపిస్తున్నారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీసీ) లోపాలను సరిదిద్దడంలో, ప్రశ్నపత్రాలు లీక్ చేసిన పెద్ద తలకాయలను దేశవ్యాప్తంగా ఉన్న కోచింగ్ సెంటర్ల మాఫియాను కఠినంగా శిక్షించడంలో ధర్మేంద్ర ప్రధాన్ విఫలమయ్యారని, వారిని రక్షించేందుకే ప్రయత్నిస్తున్నారని వామపక్షాలు, కాంగ్రెస్ బ లంగా ఆరోపిస్తున్నాయి. నిరసనకారుల దఅష్టిలో ఒక వ్యక్తి ఎన్నికలు గెలిపించే 'బలమైన రాజకీయ నేత' కావచ్చు, కానీ అదే సమయంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడటంలో ఆయన 'విఫలమైన మంత్రి'. అందుకే ఆయన పొలిటికల్ ఇమేజ్‌తో సంబంధం లేకుండా, 'చలో సంసద్' వేదికగా ఆయన రాజీనామానే ఏకైక డిమాండ్‌గా ఉద్యమిస్తున్నారు.

## బీజేపీ కౌంటర్ వ్యూహం

తీవ్ర ఒత్తిడి ఉన్నప్పటికీ, ప్రధాని మోదీ నేతఅత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ధర్మేంద్ర ప్రధాన్‌కు పూర్తి అండగా నిలిచింది. ప్రతిపక్షాల డిమాండ్‌కు లంగి రాజీనామా చేయిస్తే అది ప్రభుత్వ బలహీనతగా మారుతుందని ఎన్డీఏ భావిస్తోంది. అదే సమయంలో బీజేపీ ద్విముఖ వ్యూహాన్ని అమలు చేస్తోంది. మొదటిది ఢిల్లీ పోలీసుల ద్వారా సెక్షన్ 163 (144) విధించి, లాఠీచార్జ్, టియర్ గ్యాస్‌తో పార్లమెంట్ పరిసరాల్లో నిరసనలను అదుపు చేయడం. రెండవది కేంద్ర మంత్రి జె.పి. న డ్డా స్వయంగా రంగంలోకి దిగి సీజేపీ ప్రతినిధులతో చర్చలు జరిపి, తాము ప్రక్షాళనకు సిద్ధంగాఉన్నామని చెబుతూ ఉద్యమ తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేయడం. ఇదే సమయంలో ఈ ఉద్యమం వెనుక ప్రతిపక్షాలు, విదేశీ శక్తుల (ఉదాహరణకు జార్జ్ సోరోస్ ఫౌండేషన్) ప్రమేయం ఉందంటూ బీజేపీ ఆరోపిస్తోంది. నీట్ వివాదంపై సీబీఐ విచారణ వేయడం, అక్రమాలకు పాల్పడిన వారిని అరెస్ట్ చేయడం, వివాదాస్పద సెంటర్లలో పున్ణపరీక్షలు నిర్వహించడం భవిష్యత్తులో లీ కేజీలు అడ్డుకోవడానికి కొత్త యాంటీ-పేపర్ లీక్ చట్టాన్ని తీసుకురావడాన్ని తాము విద్యార్థుల పక్షానే ఉన్నామనడానికి నిదర్శనంగా బీజేపీ ప్రచారం చేసుకుంటోంది.



విద్యార్థుల సమస్యల సాకుతో దేశంలో అశాంతి సఅష్టించడానికి ప్రతిపక్షాలు కుట్ర పన్నాయని దేశ ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తోంది. కేవలం ఒక వ్యక్తి రాజీనామా చేయడం వల్ల సమస్యకు శాశ్వత పరిష్కా రం లభించదని స్పష్టం చేస్తున్నది. నీట్ పున్ణపరీక్ష ఇప్పటికే విజయవంతంగా నిర్వహించామని, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని, భవిష్యత్తులో లీకేజీలు జరగకుండా జాతీయ పరీక్షల సంస్థను ప్రక్షాళన చేస్తున్నామని ప్రభుత్వం పేర్కొంది. ఒకవేళ నిరసనకారుల, ప్రతిపక్షాల డిమాండ్‌కు లంగి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయిస్తే, అది ప్రభుత్వం తన వైఫల్యాన్ని అధికారికంగా ఒప్పుకున్నట్లు అవుతుందని బీజేపీ భావిస్తోంది. ఇది పార్లమెంట్‌లో ప్రతిపక్షాలకు (ఇండియా కూటమికి) మరింత బలాన్ని ఇస్తుందని, భవిష్యత్తులో ప్రతి చిన్న విషయానికి మంత్రుల రాజీనామాలను డిమాండ్ చేసే అవకాశం ఇస్తుందని ఎన్డీఏ భావించి వెనక్కి తగ్గడం లేదు.

## నిరసనకారుల డిమాండ్లు

ప్రభుత్వం నీట్ పున్ణపరీక్షను నిర్వహించి, తాము విద్యార్థుల సమస్యను పరిష్కరించామని భావిస్తోంది. కానీ, నిరసనకారులు కేవలం ఒక పరీక్షతో సంతఅప్తి చెందడం లేదు. వారి డిమాండ్లు చాలా విస్తఅతమైనవి, భారతదేశ విద్యా విధానాన్ని శాశ్వతంగా మార్చేలా ఐదు ప్రధాన డిమాండ్లుచేస్తున్నారు. 1. ఒక వ్యవస్థలో లీకేజీలు జరిగినప్పుడు కింది స్థాయి సిబ్బందిని మార్చడం కాదు,నాయకత్వం వహిస్తున్న మంత్రే బాధ్యత వహించాలని పట్టుబడుతు న్నారు. ఇది భవిష్యత్తు ప్రభుత్వాలకు ఒక గుణపాఠం కావాలని విద్యార్థుల వాదన. 2. జూలై 2026 నాటి లేటెస్ట్ ఓఎమ్మార్ షీట్ల తారుమారు వివాదంపై స్వతంత్ర ఐటీ నిపుణులతో డిజిటల్ ఆడిట్ జరిపించాలని కోరుతున్నారు. 3. ఏదైనా ఒక జాతీయ పరీక్ష పేపర్ లీక్ వల్ల రద్దయితే లేదా వాయిదా పడితే, బాధిత విద్యార్థికి మానసిక, ఆర్థిక నష్టపరిహారంగా ప్రభుత్వం రూ. 10,000 తక్షణ సాయం అందించే లా చట్టం తేవాలి. 4. వరుస వైఫల్యాలు చెందిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని పూర్తిగా రద్దు చేసి, యూపీఎస్సీ తరహాలో అత్యంత పారదర్శకమైన సరికొత్త అటానమస్ బోర్డును ఏర్పాటు చేయాలి. 5. లీకేజీల మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు భారీ ఆర్థిక సహాయంతో పాటు, లీకేజీ మాఫియాపై ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా ఉరిశిక్ష లేదా కఠిన జైలు శిక్ష పడేలా చట్టాలు చేయాలి. ఒకవైపు రాజకీయ మైలేజ్ కోసం ప్రతిపక్షాలు, భద్రత-రాజకీయ స్థిరత్వం కోసం అధికార పక్షం ప్రయత్నిస్తున్న ఈ చదరంగంలో... సామాన్య విద్యార్థుల భవిష్యత్తు మరియు దేశ పరీక్షా విధానాల పారదర్శకత మాత్రమే ఈ పోరాటంలో అసలైన పణంగా మారాయి.

## కోర్టు గడపకు ఉద్యమం

ఈ ఉద్యమం కేవలం వీధుల్లో పోరాటానికే పరిమితం కాకుండా, దేశ అత్యున్నత న్యాయస్థానం మరియు ఢిల్లీ హైకోర్టు మెట్లు ఎక్కింది. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కుకు, శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వ బాధ్యతకు మధ్య ఉన్న రాజ్యాంగపరమైన చర్చను ఈ పరిణామాలు తెరపైకి తెచ్చాయి. గత 21 రోజులుగా జంతర్ మంతర్ వద్ద ఆమరణ దీక్ష చేస్తున్న సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ ఆరోగ్యం క్షీణించడంతో, ఢిల్లీ హైకోర్టు ఆదేశాల ప్రకారమే ఆయన ను పోలీసులు బలవంతంగా సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. దీనిపై వాంగ్‌చుక్ భార్య గీ తాంజలి అంగ్మో స్పందిస్తూ, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు రోగి యొక్క వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవిం చాలని ఆక్షేపించారు. జంతర్ మంతర్ వద్ద నిరసనలు తెలుపుతున్న సీజేపీ కార్యకర్తలపై పోలీ సులు నిరంతరం వీడియోగ్రఫీ చేస్తూ, 24 గంటల పాటు నిఘా పెడుతున్నారని దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు విచారణకు స్వీకరించింది. 2017 లో సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రాత్మక 'రైట్ టు ప్రైవసీ' (ఆర్టికల్ 21) మార్గదర్శకాలను పోలీసులు పాటిస్తున్నారా లేదా అని కోర్టు ప్రశ్నించింది. ఢిల్లీలో ఇంటర్నెట్ నిలిపివేయడాన్ని ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ తీవ్రంగా ఖండించింది. గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన 'అనురాధా భాసిన్' కేసు తీర్పు, 2024 టెలికమ్యూనికేషన్ రూల్స్ ప్రకారం... ఇంటర్నెట్ నిలిపివేతకు గల కారణాలను ప్రభుత్వం లిఖితపూర్వకంగా బహిరంగపరచాలని డిమాండ్ చేసింది. నిరసనల హింసాత్మక పరిణామా లపై ఢిల్లీ పోలీసులు అల్లర్లు , ప్రభుత్వ ఉద్యోగులపై దాడి, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం వంటి సెక్షన్ల కింద పలు ఎఫ్ ఐఆర్‌లను నమోదు చేశారు. ఒకవైపు వీధుల్లో లాఠీల చప్పుడు, పార్లమెంట్‌లో ప్రతిపక్షాల నినాదాలు, న్యాయస్థానాల్లో హక్కుల పోరాటాల మధ్య... 'చలో సంసద్' ఉద్యమం భారతదేశంలో తాజా రాజకీయ పరిణామంగా నిలవనుంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# యువతా నీ పయనం ఎటు భవిష్యత్తుపై దృష్టి పెట్టాల్సిన సమయం

▶▶తల్లిదండ్రుల కలలను సాకారం చేయడమే యువత బాధ్యత...

▶▶రాజకీయాల కంటే విద్య,ఉపాధికే ప్రాధాన్యం ఇవ్వాలి...

▶▶నాయకుల కోసం కాదు.. నీ భవిష్యత్తు కోసం కష్టపడు....




**మంచిర్యాల, నేటిధాత్రి:** నేటి సమాజంలో తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి, మంచి ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాలని ఎన్నో కలలు కంటున్నారు.చిన్ననాటి నుంచి కంటికి రెప్పలా పెంచుతూ,తమ ఆర్థిక స్థాయికి మించి ఖర్చు చేస్తూ పిల్లల భవిష్యత్తు కోసం శ్రమిస్తున్నారు. అయితే,కొంతమంది యువత చదువు,ఉపాధి వంటి ముఖ్యమైన లక్ష్యాలపై దృష్టి పెట్టాల్సిన సమయంలో రాజకీయాలపై అధిక ఆసక్తి చూపుతున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు.రాజకీయ కార్యకలాపాల కారణంగా కొందరు యువత గొడవల్లో చిక్కుకోవడం,కేసుల పాలవ్వడం వంటి పరిణామాలతో వారి విలువైన సమయం,భవిష్యత్తు దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వివిధ రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ నాయకుల కోసం పని చేస్తున్నప్పటికీ,ఎన్నికలు ముగిసిన తర్వాత లేదా రాజకీయ పరిస్థితులు మారినప్పుడు యువతకు ఆశించిన అవకాశాలు దక్కడం లేదని పేర్కొంటున్నారు.రాజకీయ నాయకులు తమ అవసరాలకు అనుగుణంగా పార్టీలు మార్చుకోవచ్చు,కానీ యువత భావోద్వేగాలకు లోనుకాకుండా చదువు,నైపుణ్యాల అభివృద్ధి,ఉపాధి అవకాశాలపై దృష్టి సారించడం అవసరమని విద్యావేత్తలు,పెద్దలు సూచిస్తున్నారు.యువత తమ జీవిత లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని,కష్టపడి చదివి,మంచి ఉద్యోగాలు సాధించి కుటుంబానికి,సమాజానికి ఆదర్శంగా నిలవాలని,తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని వారు కోరుతున్నారు.

# కార్మికుల హక్కులను ప్రభుత్వం పరిరక్షించాలి

**భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి అడగాని జనార్దన్‌రావు...**



**పరకాల, నేటిధాత్రి:** భారతీయ మజ్దూర్ సంఘ్(బీఎంఎస్)ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరకాల మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో భవన నిర్మాణ,ఇతర రంగాల రాష్ట్ర కార్యదర్శి అడగాని జనార్దన్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద కార్మిక సంఘంగా గుర్తింపు పొందిన బీఎంఎస్ 1955 నుంచి కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ వస్తోందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు లభించే మరణ బీమా,ప్రమాద బీమా పథకాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించకుండా కార్మిక శాఖ ద్వారానే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 60 ఏళ్లు దాటిన కార్మికులకు పింఛన్,ఆరోగ్య భద్రత కల్పించాలని, లేబర్ కార్డు రెన్యువల్‌కు సడలింపులు ఇవ్వాలని కోరారు.అలాగే కార్మికులకు టూ వీలర్లు,పనిముట్లు,ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు ప్రమాదాల సమయంలో తక్షణ ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దేవునూరి నందం,రెడ్డి రాజు,కోటయ్య,సూరం రఘు,ఐలయ్య తదితర నాయకులు,భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# వెలిశాల వీధి కాలనీలో దుర్భరం : మురుగు నీటిలోనే ఆసుపత్రికి దారి.. పట్టించుకోని మున్సిపాలిటీ!

▶▶మురికి నీటిలో అడుగులు పెడుతూ.. రోగులు, వాహనదారులు, స్థానిక ప్రజల అవస్థలు... ▶▶మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు...



**కోదాడ, నేటిధాత్రి:** పట్టణంలోని వెలిశాల వీధి కాలనీ అంటేనే జన వాసులతో బాగా రద్దీగా తిరిగే ప్రాంతం అలాంటి కాలనీలో నెలకొన్న మురుగునీటి సమస్య స్థానికులకు, ఆసుపత్రికి వచ్చే రోగులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. రోడ్డుపై ఏకధాటిగా నిలిచిపోయిన మురుగునీటి గుండా భయంగా అడుగులు వేయాల్సిన దుస్థితి ఏర్పడింది. సమస్య తీవ్రతను మున్సిపాలిటీ వారు చూసి చూడనట్లు వదిలేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రికి వెళ్లాలంటేనే భయం.. కాలనీలో అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లాలంటే ఈ మురుగునీటి గుండానే రాకపోకలు సాగించాలి. కంపుకొట్టే మురుగు నీటిలో పాచి పట్టిన దారిలో కాలు జారి పడతామేమోనని వృద్ధులు, చిన్నారులు, రోగులు, స్థానిక కాలనీవాసులు నిత్యం ఆందోళన చెందుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం... కాలనీవాసులు పడుతున్న ఈ నరకయాతన పై స్థానిక మున్సిపాలిటీ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. సమస్యను శాశ్వతంగా పరిష్కరించాల్సిన అధికారులు, కనీసం మురుగు నీటిని దారి ద్రోలెందుకు కూడా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని నిర్లక్ష్యం వసులతో చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెలిశాల వీధి కాలనీలో మురుగునీటి సమస్యను పరిష్కరించి రాకపోకలకు అనుకూలంగా రోడ్డును బాగు చేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను బర్తరఫ్ చేయాలి

**ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలోజు రంజిత్, బ్రాహ్మణపల్లి యుగేందర్**



**కరీంనగర్, నేటిధాత్రి:** ఢిల్లీలో యువత, విద్యార్థులపై లాఠీచార్జి, బాష్పవాయువు ఉపయోగించి బలప్రయోగం చేయడాన్ని ఖండిస్తూ, నీట్ - యు.జి మరియు యు.జి.సి - నెట్ వంటి పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, మూల్యాంకన వివాదాలు సహా అనేక తీవ్రమైన అక్రమాలు నేపథ్యంలో, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని మరియు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ని రద్దు చేయాలని రంజిత్, యుగంధర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పోలోజు రంజిత్, బ్రాహ్మణపల్లి యుగంధర్ లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ పాలనలో విద్యాశాఖ వ్యవస్థ మొత్తం బలహీనపడిందని, ధర్మేంద్ర ప్రధాన్ అవినీతి వల్ల నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అసమర్ధంగా, పనికిరానిదిగా మారి విద్యార్థులు పట్ల శాపంగా మారిందని దుయ్యబట్టారు. కుంభకోణాలు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, లక్షలాది మంది విద్యార్థుల ఏళ్ల తరబడి కలలు కేంద్ర బీజేపీ ప్రభుత్వ హయాంలో ఏమాత్రం విలువ లేదని పేర్కొన్నారు. తక్షణమే ధర్మేంద్ర ప్రధాన్ ను బర్తరఫ్ తోపాటు ఎన్.టి.ఏ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో యువత, విద్యార్థుల నిరసనలపై పోలీసులు జరిపిన లాఠీచార్జీని, బాష్పవాయువు ప్రయోగాన్ని ఏఐవైఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని, నీట్ పేపర్ లీకేజీలు, నిరుద్యోగం తదితర విద్యా వ్యవస్థ సంక్షోభాలపై విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు చేపట్టిన శాంతియుత నిరసనలను అణచివేయడం దుర్మార్గమని, మోదీ ప్రభుత్వం నియంతృత్వం కొనసాగిస్తే యువత, విద్యార్థుల తిరుగుబాటు తప్పదని రంజిత్, యుగేందర్ హెచ్చరించారు.

# వాహనాలు తనిఖీలు నిర్వహించిన ఎస్సై



**కరకగూడెం, నేటిధాత్రి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం కరకగూడెం ప్రధాన మెయిన్ సెంటర్లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు మరియు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో విస్తృతంగా వాహనాలు తనిఖీలు నిర్వహించి ప్రతి వాహనదారుడు నెంబర్ ప్లేట్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్సై పివి నాగేశ్వరరావు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కరకగూడెం ఎస్సై పివి నాగేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ కనకేష్ కుమార్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ, అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించిన టీజేఏ జిల్లా నాయకులు



**జహీరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీజేఏ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, వైస్ ప్రెసిడెంట్ ఎం అశోక్ బాబు, ప్రధాన కార్యదర్శి ముజాహిద్, ఎక్స్క్యూటివ్ కమిటీ సభ్యులు చంద్రారెడ్డి , రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఒకలా ప్రతిపక్షంలో మరోలా బీజేపీ...

▶▶కాంగ్రెస్ అరాచకాలపై బీజేపీ పోరాటం ఆగదు

▶▶భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు మోరేరవీందర్ రెడ్డి



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** అధికారంలో ఉన్నప్పుడు ఒక విధంగా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో విధంగా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని బీజేపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు మోరే రవీందర్ రెడ్డి ఆరోపించారు.గురువారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యల కోసం కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ నిరసనలు చేస్తోందని విమర్శించారు.

**12 వేల కోట్ల ఫీజు బకాయిలు కనిపించవా..**

రాష్ట్రంలో 12 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నా, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు స్పందించడం లేదని అన్నారు. విద్యార్థులు, రైతుల సమస్యలు పరిష్కరించకుండా రాజకీయ డ్రామాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నా సాగునీరు అందించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని తెలిపారు.

**ప్రజాస్వామ్యానికి విఘాతం.** ఢిల్లీలో ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ శ్రేణులు అరాచకంగా వ్యవహరించాయని, ఒకవైపు దేశ రాజధానిలో విధ్వంసాలు సృష్టిస్తూ మరోవైపు పోలీసుల అండతో రాష్ట్రంలో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూడడం కాంగ్రెస్ నియంతృత్వ ధోరణికి నిదర్శనమని మోరే రవీందర్ రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యం ముసుగులో కాంగ్రెస్ విధ్వంసాలకు పాల్పడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ అప్రజాస్వామిక విధానాలపై బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు చెవ్వ శేషగిరి, పోతుగల్లు సర్పంచ్ ఎలిగేటి తిరుపతి, జిల్లా నాయకులు బండారు రవీందర్, పోతుగంటి సాయిలు, మండల ప్రధాన కార్యదర్శి అరికాంతపు కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు తెప్ప రాజు, రాస బిక్షపతి, మండల నాయకులు బోయిని తిరుపతి, బూత్ అధ్యక్షుడు పొడిసెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేపు విద్యాసంస్థల బంద్.

**కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి...**




**జహీరాబాద్, నేటిధాత్రి:** నీట్ ( నీట్ ) పేపర్ లీకేజీలు, పరీక్షల నిర్వహణలో అవకతవకలకు నిరసనగా మరియు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 24 (రేపు) తెలంగాణ వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌కు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ తదితర విద్యార్థి సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది "నీట్ పరీక్షల నిర్వహణలో వరుస వైఫల్యాలు, పేపర్ లీకేజీలు, దేశ విద్యావ్యవస్థలో నెలకొన్న సంక్షోభాన్ని నిరసిస్తూ ఈ నెల 24న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది." అని పేర్కొంది. అంతేకాకుండా, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ( ఏబీవీపీ ) సైతం ప్రత్యేకంగా రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది "రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల నుంచి యూనివర్సిటీల వరకు అన్ని రకాల విద్యా సంస్థలను రేపు మూసివేయాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేస్తోంది.. దీని కారణంగా శుక్రవారం రోజున ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు మూతపడే అవకాశం ఉంది.

# నీట్ వ్యవహారంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



**కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి:టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్....**

**నర్సంపేట, నేటిధాత్రి:** నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్ డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై న్యాయం కోరుతూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులు చేపట్టిన శాంతియుత నిరసనపై పోలీసులు వ్యవహరించిన తీరును వారు తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల డిమాండ్లను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించాలని కోరారు. నీట్ లీకేజీతో తీవ్ర మనోవేదనకు గురైన విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని, ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి, భాష్పవాయు గోళాల ప్రయోగం వంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రశ్నించే విద్యార్థులపై కక్షసాధింపు ధోరణిని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించే విధంగా వ్యవహరించాలని అంబటి శ్రీనివాస్ కోరారు. ఢిల్లీ ఘటనలో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టీజేఎస్ రాష్ట్ర నాయకులు గుంటి రామచందర్, బొనగాని రవీందర్, సోల్తి సాయికుమార్, సందాని ఎలీషా, రాజేష్, గుంటి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో బీజేపీ ప్రభుత్వం చెలగాటం



**గుండాల, నేటిధాత్రి:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో, వారి ప్రాణాలతో దారుణంగా చెలగాటం ఆడుతోందని గుండాల మండల వైస్ ప్రెసిడెంట్, యూత్ కాంగ్రెస్ నాయకులు బొబ్బిలి పవన్ కళ్యాణ్ అన్నారు. వారు మాట్లాడుతూ ఇటీవల జరుగుతున్న పరీక్షల పేపర్ లీకేజీలు మరియు అవకతవకల వల్ల దేశవ్యాప్తంగా లక్షలాది మంది యువత ఆశలు గాల్లో కలుస్తున్నాయన్నారు. ఎంతో కష్టపడి రాత్రింబవళ్లు చదివిన విద్యార్థులు, తమకు న్యాయం జరగకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ప్రాణాలు తీసుకునే దుస్థితికి నెట్టబడుతున్నారు. ఈ ప్రభుత్వ వైఫల్యాల వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోవాలి తమ న్యాయమైన హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై దాడులు చేయించడం, వారి గొంతు నొక్కడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే పదవికి రాజీనామా చేయాలి. విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు యూత్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. యువతకు న్యాయం జరిగే వరకు ఈ అన్యాయంపై మా పోరాటం ఆగదన్నారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ.



▶▶కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి.

▶▶జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్

**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్.జిల్లాలో పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించే లక్ష్యంతో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్, గురువారం చిట్యాల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఎస్పీ , శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు మరింత నాణ్యమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. అయన వెంట సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్, సబ్ ఇన్స్పెక్టర్ సతీష్,కానిస్టేబుల్స్ పోలీస్ సిబ్బంది వున్నారు.

# గురుకులాల సమస్యలకు పరిష్కారం చూపాలి

▶▶ఇనుగుర్తి బాలికల గురుకుల ఘటనపై సమగ్ర విచారణ జరపాలి...

▶▶సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి శారదకు ఏబీఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, స్వేరోస్ వినతి....



**నర్సంపేట, నేటిధాత్రి:** వరంగల్ జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఏబీఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, స్వేరోస్ ప్రతినిధులు సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి శారదకు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, నాయకులు శనిగరపు రాజేంద్ర ప్రసాద్, కడపక రాజేందర్ మాట్లాడుతూ నర్సంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం లేకపోవడంతో పాటు, విద్యార్థులు భోజనం చేసే భోజనశాల శిథిలావస్థలో ఉండటంతో వారు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. అదేవిధంగా, ఇనుగుర్తి బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థినులు, ఉద్యోగులను మానసికంగా వేధిస్తున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధానోపాధ్యాయురాలి పై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించడంతో పాటు, గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని, అవసరమైన చోట ఖాళీ ప్రవేశాలను కూడా భర్తీ చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి శారద సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఖాళీ ప్రవేశాల భర్తీ కోసం తల్లిదండ్రులు హైదరాబాద్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదని, తమ జిల్లాలకు సంబంధించిన ప్రాంతీయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

# కాంగ్రెస్ నాయకుల శాంతియుత ర్యాలీ



**కరీంనగర్, నేటిధాత్రి:** ఏఐసీసీ అగ్ర నాయకులు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మరియు సీనియర్ నాయకులు విద్యార్థుల కోసం ఢిల్లీలోని ప్రధాన మంత్రి నివాసం వద్ద శాంతియుతంగా ధర్నా చేయగా వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తప్పుబడుతూ నీట్ పరీక్షను రద్దు చేసి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు క్రూరతిక్రూరంగా విచక్షణ రహితంగా దాడి చేసి టియర్ గ్యాస్ ప్రయోగించి ఇష్టానుసారంగా ప్రవర్తించిన బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని మరియు ఢిల్లీ పోలీసుల అత్యుత్సాహానికి నిరసనగా చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రామడుగు మండల కేంద్రం బస్టాండ్ నుండి ఛత్రపతి శివాజీ విగ్రహం వరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ ఆధ్వర్యంలో ఫోన్ శాంతియుత ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేసి విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఈనిరసనలు అనేవి ఆగవని నీట్ పరీక్షలను రాష్ట్రాలకు అప్పచెప్పలని ప్రజా వ్యతిరేక బీజేపీ పార్టీని గద్దె దించే వరకు మాపోరాటం ఆగదని ఎందరో విధ్యారుల ఆత్మహత్యలకు కారణం కేంద్రంలోని నరేంద్ర మోడీ బీజేపీ పార్టీ అని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి, శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులను పోలీసులతో లాఠీ ఛార్జ్ చేయించి హింసను సృష్టించిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈనిరసన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, సర్పంచులు ద్యావ అనంతరెడ్డి, మొయిజ్, నాయకులు ఉప్పని అంజని ప్రసాద్, వెన్నె రాజమల్లయ్య, పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లు గునుగొండ అశోక్, కాడ శంకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుపురం పరశురాం గౌడ్, జక్కుల బాబు, కత్తి మధు, ఆత్మ కమిటీ మెంబర్ బండారి భువన్ గౌడ్, కర్ణ శీను, అజయ్ మహేష్, రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, వెంకటేష్, రవి, మల్లేశం, స్వామి, వేణు, అంజయ్య, పోశయ్య, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు, మార్కెట్ కమిటీ తాజా మాజీ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ స్కాంపై ప్రశ్నించినందుకే దాడి..

## కాంగ్రెస్ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై ఢిల్లీలో పోలీసులు దాడి చేసి గాయపరచడాన్ని నిరసిస్తూ మొగుళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.జిల్లా నాయకులు తక్కళ్ళపల్లి రాజు ఆధ్వర్యంలో మొగుళ్ళపల్లి బస్టాప్ సెంటర్ వద్ద రహదారిపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బైఠాయించారు. రాహుల్ గాంధీకి తగిలిన గాయాల ఫోటోలను చేతబట్టి "ప్రతీకారం తీర్చుకుంటాం", "బీజేపీ నిరంకుశత్వం నశించాలి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులుతక్కలపల్లి రాజు మాట్లాడుతూ "విద్యార్థుల భవిష్యత్ కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీని అక్రమంగా అడ్డుకోవడమే కాకుండా దాడి చేయడం బీజేపీ ప్రభుత్వ దుర్మార్గానికి నిదర్శనం. నీట్ పేపర్ లీకేజీపై కేంద్రాన్ని ప్రశ్నించినందుకే ఈ దాడి జరిగింది" అని ఆరోపించారు."లక్షలాది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. నీట్ స్కాంపై CBI విచారణ జరిపి బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలి. అప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆపేది లేదు" అని ఆయన స్పష్టం చేశారు.పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, మండలంలోని గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు యూత్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధే ...కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

- హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు...
- ముఖ్యమంత్రి,మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ప్రణవ్ బాబు, గ్రామస్థులు..
- బొంతుపల్లి గ్రామంలో బస్ సర్వీసును ప్రారంభించిన ప్రణవ్ బాబు
- రవాణా వ్యవస్థ ద్వారా గ్రామాలకు కనెక్టివిటీ పెంచుతున్నాం.
- రైతులకు ఉపయోగపడే కల్వర్టు ప్రారంభం.
- బస్ సర్వీసును ఉపయోగించుకోండి..



**వీణవంక, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఉచిత బస్ సౌకర్యాన్ని కల్పించామని, మహిళల చుట్టే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.
గురువారం రోజున జమ్మికుంట నుండి గద్దపాక వరకు నడిచే బస్ సర్వీసును బొంతుపల్లి గ్రామంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా



గ్రామస్థులు ప్రణవ్ కు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు,అనంతరం మహిళలతో కలిసి టికెట్ తీసుకొని బస్ లో ప్రయాణించారు.మహాలక్ష్మి,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని మహిళలను అడగగా అందుతున్నాయని చాలా సంతోషంగా ఉన్నామని వారు తెలిపారు.అంతకుముందు ఇదే గ్రామంలో 8 లక్షల ఎస్డియఫ్ నిధులతో నిర్మించిన కల్వర్టును ప్రణవ్ ప్రారంభించారు.ఈ కల్వర్టు ద్వారా సుమారు 60 ఎకరాల పై చిలుకు రైతులకు ఉపయోగపడుతుందని,ఈ విషయంపై హుజురాబాద్ ఇంచార్జి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే మంజూరు చేపించిన ప్రణవ్ కు గ్రామస్థులు,రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ... కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని,ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు ప్రయోజనం చేకూరే పనులు చేస్తున్నామని,గ్రామాల్లో రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని దీన్ని గ్రామాల ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సర్వీసు మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా ఇంచార్జి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి తిరుపతిరెడ్డి నల్ల కొండల రెడ్డి సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ సర్పంచులు బావు సంపత్, సరోజన మధుకర్ రెడ్డి, అందే శ్రీమతి కుమార్ ,జడల శ్రీకాంత్ ,మాజీ సర్పంచులు ఎల్లారెడ్డి, చిన్నాల ఐలయ్య ,రాజకుమార్ , మధుకర్, పార్లపల్లి రమేష్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి ,సునీల్, సతీష్ ,రషీద్ పాషా ,కాంగ్రెస్ పార్టీ నాయకులు వావిలాల సత్యనారాయణ కంకణాల జగదీశ్వర్ రెడ్డి జైపాల్ రెడ్డి ,కోమల్ రెడ్డి ,సంపత్, జితేందర్ రెడ్డి ,రత్నాకర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మున్సిపల్ ఛైర్మన్ మాదవి ని సన్మానం చేసిన ఆర్యవైశ్యులు



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రము శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ముఖ్యఅతిథిగా పూజలో మున్సిపల్ ఛైర్మన్ మిడిదొడ్డి మాధవి పాల్గొన్నారు అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్మన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చురాం గౌరవ అధ్యక్షులు నాగ బంది యాదగిరి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కలకొండ రమేష్ చంద్ర మహిళా సంఘం అధ్యక్షురాలు పిన్నం వసంత నరేందర్ గుబ్బ మాధ సంధ్య సరిత మంజుల పురుషోత్తం కందికొండ లక్ష్మీ సురేష్ పూరి సురేష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం




**నడిగూడెం, నేటిధాత్రి:** ప్లాస్టిక్ వస్తువుల వినియోగంతో రోగాల బారిన పడటం పాటు పర్యావరణానికి చేటు కలుగుతుందని ప్రతి విద్యార్థి స్టీల్ బాటిల్స్ లోనే మంచినీరు తాగాలని నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ బి సులోచన అన్నారు గురువారం పాఠశాలకు చెందిన నాలుగో తరగతి విద్యార్థులు అందరూ స్టీల్ బాటిల్స్ తో తాగునీరు తెచ్చుకోవడంతో వారిని ప్రత్యేకంగా అభినందించారు తరగతి గదిలో ప్లాస్టిక్ వినియోగం లేకుండా స్టీల్ బాటిల్స్ తో వచ్చిన విద్యార్థులందరికీ అభినందించారు అందరు విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకొని ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించాలని కోరారు ప్లాస్టిక్ బాటిల్స్ ప్లాస్టిక్ వస్తువులు ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు పిలుపునిచ్చారు ఆరోగ్య అలవాట్లపై విద్యార్థులు దృష్టి సారించేలా ప్రత్యేక చర్యలు తీసుకున్న తరగతి ఉపాధ్యాయురాలు వీర కుమారిని అభినందించారు విద్యార్థులందరూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేయాలి అన్నారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీక్ ఘటనపై ప్రధాన మోదీ దిష్టిబొమ్మ దగ్ధం



**రామడుగు, నేటిధాత్రి:** నీట్ పేపర్ లీక్ ఘటనను నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షులు అనుపురం పరుశురాం గౌడ్ ఆధ్వర్యంలో రామడుగు మండల కేంద్రంలో ప్రధాన మంత్రి మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా అనుపురం పరుశురాం గౌడ్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల కష్టాన్ని, వారి కలలను నీరుగార్చే విధంగా జరిగిన ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని విమర్శిస్తూ, నీట్ పేపర్ లీక్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను వెంటనే శిక్షించాలని కోరారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం డైరెక్టర్ మామిడి దిలీప్ కుమార్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, మల్యాల అక్షయ్ కుమార్, మిల్కీ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్,రంగు శ్రీనివాస్, బీమా ఈశ్వర్, అనుపూరం సంజీవ్, భువన్ కుమార్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బురద తొలగింపునకు వేగవంతమైన చర్యలు



**పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మీరామానంద్....**

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ అధికారులను ఆదేశించారు. గురువారం 1వ వార్డు కౌన్సిలర్ కొత్తకొండ మేఘన శ్యామ్‌రాజ్, 10వ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్‌తో కలిసి పలు వార్డుల్లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇటీవల కురుస్తున్న వర్షాలతో కొన్ని ప్రాంతాల్లో రోడ్లు బురదమయంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తాత్కాలిక పరిష్కారంగా బురద ప్రాంతాల్లో జేసీబీ ద్వారా నీటిని తొలగించి రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే 4వ వార్డు వల్లభ్‌నగర్‌లోని విద్యుత్ కార్యాలయ ఆవరణలో వర్షాల కారణంగా ప్రమాదాలు తలెత్తకుండా పేరుకుపోయిన చెట్లను వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించినట్లు చెప్పారు.కార్యక్రమంలో శానిటేషన్ ఏఈ శ్యామ్, కందిక స్వామి, వార్డు జవాన్ మాదాసి భరత్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం



**వీణవంక, నేటిధాత్రి:** వీణవంక మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రికి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షుడు ఎక్కడి రఘుపాల్ రెడ్డి మాట్లాడుతూ... విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విద్యా విధానాలను అమలు చేయాలని, విద్యా రంగానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రతినిధులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, గంగాడి రాజిరెడ్డి గంగాడి తిరుపతిరెడ్డి , ఐలయ్య యాదవ్, జగన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సత్యనారాయణ, మధుకర్ రెడ్డి, రామ్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, ఎల్లారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, కిరణ్, కుమార్, సునీల్ , శ్రీపతి రెడ్డి డైరెక్టర్, రమేష్ పర్లపెల్లి, గట్టయ్య, సంపత్, మధుకర్, రాజు , షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండించిన మొగుళ్లపల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారిని అక్రమంగా అరెస్టు చేసిన కేంద్ర ప్రభుత్వ చర్యను భూపాలపల్లిజిల్లా, మొగుళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము తీవ్రంగా ఖండించారు. మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఈరోజు ఏర్పాటు చేసిన నిరుద్యోగ యువత సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వారితో మాట్లాడుతూ"శాంతియుతంగా ప్రజా సమస్యలను ప్రశ్నించినందుకే రాహుల్ గాంధీ గారిని ఈ బీజేపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసింది. ఇది స్వచ్ఛమైన నియంతృత్వం. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుడి గొంతు నొక్కాలని చూస్తున్నారు" అని నడిగోటి రాము ఆగ్రహం వ్యక్తం చేశారు.నిరుద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ "10 ఏళ్లుగా ఈ ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసింది. పేపర్ లీక్ లు, పోటీ పరీక్షల రద్దుతో మీ జీవితాలతో ఆడుకుంటున్నారు. నిరాశ చెందొద్దు. రాహుల్ గాంధీ గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మీ కోసం పోరాడుతుంది. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే నిరుద్యోగ భృతి, ఉద్యోగ క్యాలెండర్ ఖచ్చితంగా అమలు చేస్తాం" అని భరోసా ఇచ్చారు."శాంతియుత నిరసన మన రాజ్యాంగ హక్కు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు దేశ ప్రయోజనాల కోసం ధైర్యంగా నిలబడుతున్నారు. వారికి మన సంపూర్ణ మద్దతు ఉంటుంది" అని రాహుల్ గాంధీ ఇటీవల చేసిన వ్యాఖ్యలను కూడా ఆయన గుర్తు చేశారు.ఆయన "మన పోరాటం కేవలం రోడ్లపై కాదు, ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో జరగాలి. కాంగ్రెస్ జెండాను మొగుళ్లపల్లి మండలంలో మరింత బలంగా ముందుకు తీసుకెళ్దాం'' అని పిలుపునిచ్చారు.

# రుక్మిణి పాండురంగ మందిర్ లో సత్యం శివం సుందరం భజన మండలి ఆధ్వర్యంలో భజన..

**జహీరాబాద్, నేటిధాత్రి:** రాయికోడ్ మండల కేంద్రంలో గల రుక్మిణి పాండురంగ మందిరం లో బుధవారం రాత్రి సత్యం శివం సుందరం భజన మండలి జహీరాబాద్ ఆధ్వర్యంలో ఆషాడ మాసం సందర్భంగా భజన





కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ భజనలో వీర భద్రశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కుల్కర్ని ప్రభాకర్ రావు, ధర్మాపూర్ బిరధార్ ప్రవీణ్ పాటిల్, సురేష్ పాటిల్, రాజు, సత్యం శివం సుందరం భజన మండలి అధ్యక్షులు అనంత్ రావు కుల్కర్ని, హార్మోనిస్ట్ ఓం ప్రకాష్, తబలిస్ట్ హాట్పడ్ మల్లన్న, సలహా దారులు నడిమింటి మల్లేశం, ఎం. మహా రుద్రయ్య స్వామి, నర్సింలు, నాగరాజు, నర్సింలు, సుభాష్ రెడ్డి, బస్వరాజ్, బూచినెల్లి వెంకన్న, గుడుపల్లి శ్రీనివాస్,రుక్మిణి పాండురంగ మందిరం అధ్యక్షులు నారాయణ పంతులు, ఇందూరి రాజు, గువ్వ గోపాల్, పాలడుగు పాండు, పాలడుగు రాజు, రాజు గారెల, శ్రీశైలం, రాఘవ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరివర్తనాత్మక బోధనతో నాణ్యమైన విద్య అందించాలి"

## మండల విద్యాశాఖ అధికారి లింగాల కుమారస్వామి

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** పాఠశాల విద్యాశాఖ మరియు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి ఆధ్వర్యంలో మొగుళ్ళపల్లి మండల స్థాయిలో "సమగ్ర ఉపాధ్యాయుల సేవాపర శిక్షణ'' పేరుతో మూడు రోజుల శిక్షణ శిబిరం గురువారం మొగుళ్ళపల్లి ఉన్నత పాఠశాలలో ప్రారంభమైంది.
పరివర్తనాత్మక తరగతి గది పద్ధతుల ద్వారా నాణ్యమైన అభ్యసనం అనే ఇతివృత్తంతో ద్వితీయ శ్రేణి ఉపాధ్యాయుల కోసం ఈ శిక్షణను నిర్వహిస్తున్నారు. జూలై 18 నుండి 20వ తేదీ వరకు జరిగే ఈ శిక్షణలో ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలు, అభ్యసన ఫలితాల సాధన, తరగతి గది నిర్వహణ, బాల కేంద్రీకృత బోధనా పద్ధతులు, ప్రశ్నించే విధానం తదితర అంశాలపై వివరణాత్మకంగా శిక్షణ ఇవ్వనున్నారు.ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి శ్రీ లింగాల కుమారస్వామి మాట్లాడుతూ, నేటి



విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలంటే ఉపాధ్యాయులు సాంప్రదాయ బోధనా పద్ధతుల నుండి బయటకు వచ్చి వినూత్నంగా ఆలోచించాలని అన్నారు. కొత్త జాతీయ విద్యా విధానం లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఉపాధ్యాయుడు తనలోని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, సాంకేతికతను బోధనలో భాగం చేసుకోవాలని సూచించారు. తరగతి గదిని ఆహ్లాదకరంగా మార్చి, ప్రతి విద్యార్థి చురుగ్గా పాల్గొనేలా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి భాగ్యశ్రీ గారు మాట్లాడుతూ, ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఉపాధ్యాయులకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని, శిక్షణలో నేర్చుకున్న విషయాలను తప్పనిసరిగా తరగతి గదుల్లో అమలు చేయాలని కోరారు. ఈ శిక్షణకు మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల నుండి పెద్ద సంఖ్యలో ద్వితీయ శ్రేణి ఉపాధ్యాయులు హాజరయ్యారు. శిక్షణాదారులు బోధనకు సంబంధించిన ఆచరణాత్మక అంశాలపై ప్రదర్శనలు ఇవ్వనున్నారు. కార్యక్రమం చివరి రోజున శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ధ్రువపత్రాలు అందజేయనున్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టును ఖండించిన కాంగ్రెస్ నాయకులు



**నీట్ పరీక్ష లీకేజీ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిపక్షనేత రాహుల్ గాంధీనీ నాయకుఅరెస్టు ఖండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..**

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ ముందర మండపల్లి చౌరస్తాలో. లోక్ సభ నేత ప్రతిపక్షనేత నాయకులు రాహుల్ గాంధీ. నాయకులు అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమం దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు మునిగల రాజు మాట్లాడుతూ. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్న పట్టించుకోవడం లేదంటూ. జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జి చేయడం దారుణమని. విద్యార్థులకు మద్దతుగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న లోక సభ నేత ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీని కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామశీ. అని. దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్న ప్రధాని మోడీ అమిత్ షా స్పందించడం లేదని. బిజెపి నాయకులు ఒంటెద్దు పోకడతో వ్యవహరిస్తున్నారని. బిజెపి. ఆర్ ఎస్ ఎస్. ముసుగులో దేశాన్ని పాలిస్తున్నారని. బిజెపి నాయకులకు నైతిక విలువలు లేవని విమర్శిస్తూ. ప్రధాని నరేంద్ర మోడీ. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్. నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామాలు చేయాలని డిమాండ్ చేస్తూ. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని. వెంటనే నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ రాజీనామాలు చేయాలని. అలాగే కాంగ్రెస్ నేత లోక్సభ నేత ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేస్తూ . లీకేజ్ వ్యవహారంలో విద్యార్థుల ప్రజలు. ఎన్ని నిరసనలు తెలియజేసిన ఆత్మహత్య



చేసుకున్న ప్రభుత్వ పెద్దలు స్పందించడం లేదని. వీటికి తగిన మూల్యం చెల్లించక తప్పదని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ వెంటనే రాజీనామాలు చేయాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిగల రాజు. తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీరాజం. ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు.మచ్చ శ్రీనివాస్. లింగాల. సుద్దాల శ్రీనివాస్. భూపతి.రాపల్లి ఆనందం. సుద్దాల కర్ణాకర్.చుక్క రాజశేఖర్. బైరీ నేని రాము. ఎగుర్ల ప్రశాంత్. కొత్త రవి. రాజేశ్వరరావు. గడ్డం మధుకర్. మీరాల శ్రీనివాస్. బండి పరశురాములు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్పొరేషన్ ఉపాధ్యక్షుడిగా

### బండారి సుధాకర్ ఎన్నిక
### ప్రజల కోసమే నా పదవి



**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ ఉపాధ్యక్షుడిగా 29 వ డివిజన్ కార్పొరేటర్ బండారి సుధాకర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండారి సుధాకర్ మాట్లాడుతూ, ప్రజా సేవకుడిగా పార్టీ ఇచ్చిన గుర్తింపు పట్ల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపై నమ్మకం ఉంచి ఉపాధ్యక్ష పదవికి ఎన్నుకున్న నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సంస్థ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అందరి సహకారంతో బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈ ఎన్నిక తో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. బండారి సుధాకర్ కు పలు సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్, సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం.



●బిమాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్.

**నడిగూడెం, నేటిధాత్రి:** రైతులకు నాణ్యమైన కరెంటు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల విద్యుత్ సబ్‌స్టేషన్ సందర్శించి ఏ.ఈ వెంకట గణేష్ తో రైతులకు 24 గంటల కరెంటు సరఫరాపై ఆరా తీశారు. కేవలం 12 గంటల కరెంటు మాత్రమే ఇస్తున్నారని .సాయంత్రం ఐదు గంటల తర్వాత త్రీఫేస్ విద్యుత్ సరఫరా జరగట్లేదని పలువురు రైతులు మాజీ ఎమ్మెల్యే ముందు తమ బాధలను వినిపించారు. రైతులకు 24 గంటల కరెంటు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 24 గంటల కరెంటు ఇవ్వలేని. పక్షంలో రైతులతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. కెసిఆర్ హయాంలో పదేళ్లలో రైతులు సమృద్ధిగా పంటలు పండించుకున్నారని రైతులకు 24 గంటల విద్యుత్ అందించిన ఘనత కెసిఆర్ ది అన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువు అని అన్నారు. కేవలం కేసీఆర్ మీద కక్షతోనే కాళేశ్వరం ప్రాజెక్టుని రిపేరు చేయడం లేదని అన్నారు. యూరియా కోసం క్యూలో చెప్పులు పెట్టి పరిస్థితి ఎదురైందని అన్నారు. 2028 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కెసిఆర్ ని ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారని, టిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల ప్రయోజనాలు దెబ్బతీసే యూరియా యాప్ ను ఎత్తేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి, మండల సమన్వయ సమితి అధ్యక్షులు అనంతల ఆంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి శీను, ఈకే పేట సర్పంచ్ దొడ్డి నరసింహారావు, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు భువనగిరి ఉపేందర్, కాసాని ఉపేందర్, మాజీ జడ్పిటిసి మారుతి ఉపేందర్, మాజీ సర్పంచ్ దున్న సుధాకర్, మాజీ కో ఆప్షన్ ఎస్కే జలీల్, దున్న ప్రవీణ్, కాసాని సతీష్, మేకల వీరబాబు, అనంతల ఆంజనేయులు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కిచెన్ షెడ్ నిర్మాణ పనులు నాణ్యతతో, వేగవంతంగా నిర్మించాలి



**జగిత్యాల, నేటిధాత్రి:** గురువారం జగిత్యాల, దరూర్ క్యాంపులోని ప్రభుత్వ ఎస్సీ వసతి గృహంలో నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్ పనులను జిల్లా కలెక్టర్ శ్రీ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్ పనులను పరిశీలించి, పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహంలోని విద్యార్థులకు



అనుకూలంగా ఉండే విధంగా కిచెన్ షెడ్ నిర్మాణ పనులు నాణ్యతతో, వేగవంతంగా నిర్మించాలని నిర్మాణం పనులలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతు హామీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



### డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే రైతులకు పూర్తి న్యాయం భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి

**నర్సంపేట, నేటిధాత్రి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. అర్హులైన ప్రతి రైతుకు ఏకకాలంలో పూర్తి రుణమాఫీతో పాటు రైతు భరోసా, పెట్టుబడి సాయం వెంటనే అందించాలని ఆయన డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో జాతీయ నాయకుడు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల ముందు ప్రకటించిన రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ, రైతు భరోసా కింద ఎకరాకు రూ. 15 వేల పెట్టుబడి సాయం, రైతు కూలీలకు రూ. 12 వేల ఆర్థిక సహాయం ఇప్పటికీ అందలేదని ఆరోపించారు. ప్రతి గ్రామంలో భూసార పరీక్షలు నిర్వహించి భూసార ఆరోగ్య కార్డులు అందించాలని,



సేంద్రియ, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ ఇచ్చి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ధాన్య సాగును ప్రోత్సహిస్తూ నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచి కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని సూచించారు. రాష్ట్రంలో కూరగాయల సాగును విస్తరించి రైతులకు అధిక ఆదాయం, ప్రజలకు తక్కువ ధరకు కూరగాయలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం సూచించిన మేరకు కూలీలకు రోజుకు రూ.300కు పైగా వేతనం అమలు చేయాలని పేర్కొన్నారు. అలాగే "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్" పథకం ద్వారా కూలీల వేతనాల పెంపుతో పాటు రెండు వారాలకు ఒకసారి వేతనాల చెల్లింపు, పని లభించని వారికి నిరుద్యోగ భృతి అమలులోకి వచ్చిందని తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్, పంటల బీమా, జాతీయ వ్యవసాయ మార్కెట్ (ఈ--నామ్) వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా అమలు చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడితేనే రైతు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రాణా ప్రతాప్‌రెడ్డి స్పష్టం చేశారు.

## విద్యార్థులు, రైతుల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం టీఆర్పీ నేత బోనగిరి రాజేష్



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, రైతుల సమస్యలను పట్టించుకోకుండా రాజకీయాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందని టీఆర్పీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు బోనగిరి రాజేష్ విమర్శించారు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. విద్యార్థుల పేరుతో ధర్నాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా రాజకీయ విమర్శలకే పరిమితమవడం దురదృష్టకరమని బోనగిరి రాజేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, రైతులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి:



**ధర్మపురి, నేటిధాత్రి:** ధర్మపురి నియోజకవర్గంలోని నేరెళ్ల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలు, భవనాల రూపకల్పన, తరగతి గదులు, వసతి



గృహాలు, మౌలిక సదుపాయాల ఏర్పాటుపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ద్వారా విద్యార్థులకు ఆధునిక విద్యతో పాటు అత్యుత్తమ వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి పనిని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు.

నిర్మాణ పనుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు,

తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వంటి అంశాలను ప్లాన్ మ్యాప్ లో కలెక్టర్ పరిశీలించి, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా విద్యాధికారి కె. రాము, తహసీల్దార్ శ్రీనివాస్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టేకుమట్ల మండలలో కాంగ్రెస్ నాయకుల ధర్నా రాస్తారోకో



▶▶కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి...

▶▶టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్...

**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఢిల్లీలో శాంతియుత నిరసన తెలుపుతున్న విద్యార్థులపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పోలీసులతో లాటి ఛార్జ్ చేయించడం భాష్ప వాయువు ప్రయోగించడం అత్యంత దారుణమని సతీష్ గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. విద్యార్థులు కు మద్దతుగా నిలిచిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నేతలు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీని అక్రమ అరెస్టు చేయడాన్ని టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం. అలాగేఅమిత్ షా రాజీనామా చేయాలి ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద తమ భవిష్యత్తు కోసం పోరాడుతున్న విద్యార్థులపై అక్రమ కేసులు బనాయించినందుకు గాను కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలికేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి దేశంలో కోట్ల మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటూ, 'నీట్' పరీక్షల్లో జరిగిన భారీ అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తోందని, కాంగ్రెస్ పార్టీ నాయకులపై మరియు విద్యార్థులపై అణచివేత ధోరణి వీడకపోతే ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని సతీష్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు. యువజన కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు. అన్ని గ్రామాల సర్పంచులు. గ్రామ శాఖ అధ్యక్షులు. మాజీ ప్రజా ప్రతినిధులు యువకులు పాల్గొన్నారు

## నీట్ వ్యవహారంపై కాంగ్రెస్ నిరసన.




▶▶ప్రధాని మోడీ, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మ దగ్ధం....

▶▶అంబేద్కర్ చౌరస్తా నుంచి గాంధీ చౌక్ వరకు ర్యాలీ....

**సిరిసిల్ల, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నీట్ పరీక్షల వ్యవహారం, విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జ్‌ని నిరసిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి గాంధీ చౌక్ వరకు ర్యాలీ చేపట్టిన కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం గాంధీ చౌక్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు మాట్లాడుతూ, నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పరీక్షల వ్యవహారంలో విద్యార్థులకు జరిగిన అన్యాయంపై దేశవ్యాప్తంగా

శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులు, ప్రతిపక్ష నాయకులపై కేంద్ర బిజెపి ప్రభుత్వం పోలీసులతో లాఠీచార్జ్ చేయించడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం వారిపైనే అణచివేతకు



పాల్పడుతోందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన వంశీ అనే యువకుడు తన ఆత్మహత్యకు సంబంధించి రాసిన సూసైడ్ నోట్‌లో ప్రధాని నరేంద్ర మోడీ పేరును ప్రస్తావించిన అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నీట్ పరీక్షల వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజల తరఫున ప్రశ్నిస్తుందని, విద్యార్థులు, నిరుద్యోగులు, సామాన్య ప్రజలకు అన్యాయం జరిగితే ఉద్యమాలు కొనసాగిస్తామని సంగీతం శ్రీనివాస్ తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసినా భయపడబోమని, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆడెపు చంద్రకళ, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాగుల జగన్, కౌన్సిలర్లు లింగంపల్లి గంగరాజు, బొద్దుల శీను, కూరపాటి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి వేముల దామోదర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఎం డి రియాజ్, నాయకులు రాగుల రాములు, ఆడెపు ప్రసాద్, బొప్ప దేవయ్య, విప్పపూల లక్ష్మణ్, సబ్బని వేణు, వెల్దండి దేవదాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల దేవరాజ్, వార్డు అధ్యక్షులు, సీనియర్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ జీతాలను వెంటలే విడుదల చేయాలి..



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలములోని వివిధ గ్రామ పంచాయితీలతో VBG-RAMG (MGNREGA) పథకం నందు ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్నాము. అయితే గత 2 మాసములుగా మరియు ఈ నెలతో 3 మాసములుగా మాకు ఇవ్వవలసిన జీతభత్యాములు చెల్లించుటలేదు. పనిభారం ఎక్కువవుతుంది అయినా పనులు చేస్తూ నే ఉన్నాము. ఉపాధిహామి సాధారణ పనులు చేస్తూద్, ఇందిరమ్మ ఇల్లు ఫోటో క్యాప్సర్ అటెండెన్స్, వనమహోత్సావం .ఎల్ టి సి. ఇలా పనులు చేస్తున. 20 సం॥లుగా పనిచేస్తున్న జీతాలు మాత్రం నెలలో మొదటి వారం చెల్లించకపోవడంతో మూర్భర పరిస్థితులు ఎదురవుతున్నాయి. కుటుంబ పోషణ భారం అవుతోంది. కాబట్టి ఈ విషయంలో VBG RAMG పనులు చేస్తూనే నేటి సమీక్షా సమావేశమును భవిష్కరిస్తున్నాము. ఝరాసంగం ఎంపిడిఓ మంజుల ను వినతిపత్రం ఇవ్వడం జరిగింది, మండల ఫీల్డ్ అసిస్టెంట్లు ను ఉన్నతాధికారులు వెంటనే స్పందించి జీతాలను విడుదల చేయాలన్నారు,

## ఎల్ నినోపై రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారి పి. జ్యోతి

**కొడిమ్యాల, నేటిధాత్రి:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో తిప్పయిపల్లి గ్రామపంచాయతీ లో రైతులకి ఎల్ నినో పైన మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి అవగాహన కల్పించారు. అలాగే వరి సాగు తగ్గించి ఆరుతడి పంటల సాగుపై అవగాహన కల్పించడం జరిగింది. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం వల్ల భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టాయి. బోర్లలో నీటి మట్టాలు తగ్గుతున్నాయి. అలాగే చెరువులు పూర్తిస్థాయిలో నిండే పరిస్థితి కనిపించడం లేదు. చెరువులు పూర్తిగా నిండే అవకాశం తక్కువగా ఉంది. అందువల్ల రైతులు మొత్తం విస్తీర్ణంలో వరి సాగు చేయకుండా, కొంత భాగంలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకి తెలపడం అయినది. తక్కువ నీటితో సాగు చేయగల పంటలు అయినటువంటి పెసలు, మినుములు, కంది, అనుములు, కూరగాయలు సాగు చేపట్టాలని తెలపడం అయినది. అలాగే



ఉద్యాన విస్తరణ అధికారి ఎన్. అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట గురించి కూరగాయలు సాగు గురించి రైతులకి వివరించారు. కావున రాబోయే రోజుల్లో బోర్లు, చెరువుల ద్వారా నీటి లభ్యత మరింత తగ్గే అవకాశం ఉన్నందున, నీటిని ఆదా చేస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి నష్టాలను తగ్గించుకోవాలని రైతులని కోరడం అయినది. ఫారం పాండ్స్( వ్యవసాయ క్షేత్రం లో నీటి కుంటలు) , బోర్ వెల్ రీఛార్జ్ వర్క్స్ పై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. సర్పంచ్ ల్యాగల రాజేశం మాట్లాడుతూ ప్రతి రైతు వ్యవసాయ పొలం లో పామ్ పాండ్స్ నిర్మించుకోవాలని, బోర్ వెల్ రీఛార్జ్ వర్క్స్ నీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ రాజేష్, వర్క్ ఇన్స్పెక్టర్ గంగాధర్, ఏఈఓ శ్రీలత, లోహియా కంపెనీ రెప్రజెంటేటివ్, రైతులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

# డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**హనుమకొండ, నేటిధాత్రి:** ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని, ప్రతి అర్హత కలిగిన వ్యక్తి తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ వరంగల్ వెస్ట్ 60 వ డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు.వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, వడ్డేపల్లి పరిధిలోని 60వ డివిజన్‌లో అన్ని పోలింగ్ బూత్‌లను



డివిజన్ అధ్యక్షులు పున్నం గారితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (దీూా), బీఎల్ఏ లు మరియు సంబంధిత ఎన్నికల అధికారులతో మాట్లాడి, ఓటరు నమోదు, సవరణలు, పేరు మార్పులు, చిరునామా మార్పులు, కొత్త ఓటర్ల నమోదు వంటి ప్రక్రియలను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని కోరారు.ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని, ఇప్పటికే నమోదైన ఓటర్లు తమ వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటు కీలకమని, ఓటరు నమోదు కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు ఆదేశించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగాం శ్రీనివాస్, స్వప్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జీకి నిరసనగా మోడీ దిష్టిబొమ్మ దహనం



**ప్రతిపక్ష నేతల అరెస్టులను ఖండించిన కాంగ్రెస్ నాయకులు...**



**గీసుకొండ, నేటిధాత్రి:** ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జ్, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీతో పాటు పలువురు కాంగ్రెస్ ఎంపీల అరెస్టులను నిరసిస్తూ గురువారం గీసుకొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా గీసుకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాడి శివ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జ్ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఘటనల్లో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు తగిన నష్టపరిహారం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రతిపక్ష నాయకులపై అక్రమ అరెస్టులు చేసి ప్రజాస్వామ్య గొంతును అణచివేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఇలాంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం శాంతియుత, చట్టబద్ధమైన ఉద్యమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో , జిల్లా నాయకులు చాడ కొమరారెడ్డి, ఎనుమాముల డైరెక్టర్ ఆకుల రుద్రప్రసాద్, ఎలుకుర్తి సర్పంచ్ దివ్యభారతి, గాలి యాకయ్య, యేమున ప్రవీణ్, మౌనిక ప్రశాంత్, దిలీప్, అఖిల్, సమన్వయ కమిటీ సభ్యులు పత్తిపాక రవీందర్, కూసం రమేష్, కిసాన్ సెల్ అధ్యక్షుడు చెరుకుపల్లి సాంబరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము వినయ్, మండల నాయకులు ఎండి జావిద్, నగరబోయిన సారంగం, కొమ్ము శ్రీకాంత్, మంద రమేష్, మేకల రాజ్‌కుమార్, నగరబోయిన నాగరాజు, మండ నరేష్, మర్రి క్రాంతి, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు కందికొండ రాజు, కె. భాస్కర్, బాబురావు, నాగారం రవీందర్, ఈర్ల ప్రవీణ్, బద్రి తదితరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటికి నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలన

**▸▸ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి – – జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్....**



**ధర్మపురి, నేటిధాత్రి:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. గురువారం ధర్మపురి మున్సిపల్ పరిధిలో 5 వార్డులోని 33 వ. ఎస్ పరిధిలో ఇంటింట నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి దరఖాస్తు ఫారాలను పంపిణీ చేయగా, ఫారాలను కూడా ఈ ఆగస్టు 3వ తేదీలోపు సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని ప్రజలను కోరారు.ప్రజలకు ఫారాల నింపడంలో ఏవైనా సందేహాలు ఉంటే తమ పరిధిలోని బీఎల్ఓలను లేదా ఎన్నికల అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రతి ఓటరికి అవసరమైన సహాయం అందించేందుకు ఎన్నికల సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొంతమంది ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో నివసించడం లేదని, వేరే ప్రాంతాలకు మారారని లేదా ఇతర ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్నారని బీఎల్ఓల ద్వారా సమాచారం అందుతోందన్నారు. అలాంటి వారు తప్పనిసరిగా సంబంధిత ఫారాన్ని పూర్తి చేసి తమ ప్రస్తుత వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.వేరే ప్రాంతంలో ఓటు ఉన్నట్లయితే ఆ వివరాలను ఫారంలో పేర్కొనడం ద్వారా అవసరమైన మార్పులు చేసే వీలు ఉందని, ఈ నియోజకవర్గంలో ఓటు కొనసాగించాలనుకునే వారు సంబంధిత చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒకవేళ ఫారాలు సమర్పించకుండా ఎలాంటి స్పందన ఇవ్వకపోతే, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలన అనంతరం ఓటరు జాబితా నుంచి పేరు తొలగించబడే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రతి అర్హ ఓటరు ఆగస్టు 3వ తేదీలోపు ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఓకు అందజేసి, తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎం.పి.వో. లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# గుండంపల్లి గ్రామంలో మొక్కల పంపిణీ కార్యక్రమం




**మల్లాపూర్, నేటిధాత్రి:** గుండంపల్లి గ్రామంలో జువ్వాడి కృష్ణారావు చేతుల మీదుగా మొక్కల పంపిణీ కార్యక్రమం గుండంపల్లి గ్రామంలో పర్యావరణ పరిరక్షణ మరియు హరితహారం లక్ష్యంగా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు గ్రామ ప్రజలకు మొక్కలను పంపిణీ చేసి, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మొక్కలు నాటడం మాత్రమే కాదు, వాటిని పెంచి పరిరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొన్నారు. పచ్చని గ్రామాల నిర్మాణంతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్, ఏఎంసి చైర్మన్,ఉపసర్పంచ్ తో కలిసి మొక్కలను నాటారు.అనంతరం సూపర్వైజర్ బి ఎల్ ఓ లను సర్ సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య, చైర్మన్ అంతేడుపుల పుష్పలత నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్ల సోమయ్య,ఉప సర్పంచ్ జగ్గుల గంగాధర్, కార్యదర్శి కవిత,వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ మామిడి లక్ష్మారెడ్డి, అంతడుపుల గంగాధర్, జక్కుల కొమురయ్య, ధోనిపాల అంజయ్య,నాసం తిరుపతి, అండెం రాజేష్ కోటగిరి ఆనంద్ గౌడ్ వివో భారతి మహిళా సభ్యులు గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దోస్తు ప్రవేశాలకు చివరి అవకాశం

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమణారావు.**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ ప్రభుత్వ కమిషనర్ ఆఫ్ కాలేజెస్ ఎడ్యుకేషన్ ఉత్తర్వుల మేరకు దోస్తు స్పెషల్ పేస్ అడ్మిషన్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూపాలపల్లిలో జరుగుతున్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ రమణారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూపాలపల్లిలో బిఏ సిబిఎస్.సి బీకాం సిఎ బిఎఫ్ ఎస్ఐ బీఎస్సీ బిజెడ్ సి ఎంపీసీ బైపిసి కోర్సులలో అవకాశం కలదని,ఈ అవకాశాన్ని ఈనెల 26వ తారీకు వరకు నమోదు చేసుకోగలరని వెబ్ ఆప్షన్స్ కి 27వ తారీకు వరకు అవకాశం ఉందని,రెగ్యులర్ విధానంలో డిగ్రీ చేయాలనుకునే విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డిగ్రీలో అడ్మిషన్ పొందగలరని ఆయన కోరారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన పగడాల



**నడికూడ,నేటిధాత్రి:** మండలంలోని వరికోల్ గ్రామానికి చెందిన దొగ్గేల లచ్చవ్వ,కంఠాత్మకూర్ గ్రామానికి చెందిన యార రాయమల్లు,ఇటీవల మరణించగా నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, సల్పాల సురేష్, తాళ్లపల్లి హరికృష్ణ,దొగ్గేల వంశీ,శివకుమార్ కంఠాత్మకూర్ 70వ బూత్ అధ్యక్షులు వేముల కృష్ణమూర్తి,బండ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల వివాహాలకు హార్దిక భరోసా.



**మహిళ సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం...ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్....**

**కేసముద్రం, నేటిధాత్రి:** ప్రజా ప్రభుత్వంలో ప్రతి అర్హులైన కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ తెలిపారు. కేసముద్రం మండలం కేంద్రంలో రైతు వేదిక నందు డిప్యూటీ తహసిల్దార్ ఎర్రయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 44 మంది లబ్ధిదారులకు రూ.44,05,104 విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. మహిళా సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో సంక్షేమ పథకాల అమలులో పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తున్నామని, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి నెల రెండు పర్యాయాలు సీఎం సహాయనిధి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని లేదా తమ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి మధ్యవర్తులు, దళారులను నమ్మవద్దని, ప్రతి పథకం పూర్తిగా ఉచితంగానే అమలు అవుతోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ఎంపీడీవో క్రాంతి, మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ బానోతు సునీత, మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, ఆర్టీసీ మెంబర్ రావుల మురళీ, సీనియర్ నాయకులు దాస్రూ నాయక్, మాజీ ఎంపీపీ సురేందర్, మండల నాయకులు, సర్పంచ్లు అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలి:కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నేటిధాత్రి:** జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.గురువారం హాజీపూర్ మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భోజనశాల,అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పౌష్టికాహారం, శుద్ధమైన తాగునీరు అందించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ,ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్యం,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,వ్యక్తిగత మరుగుదొడ్లు,జలసిరి పనులను వేగవంతం చేయాలని సూచించారు.అదేవిధంగా లక్షెట్టిపేటలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని, అమృత్ 2.0 పనులను పరిశీలించిన కలెక్టర్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,వర్షాకాలంలో అంటువ్యాధుల నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# మండల కేంద్రంలో మజ్దూర్ సంఘం జెండా ఆవిష్కరణ



**నడికూడ, నేటిధాత్రి:** మండల కేంద్రంలో భారతీయ మజ్దూర్ సంఘ వ్యవస్థాపక దినోత్సవం 1955 స్థాపించిన రాజకీయాలకు సంబంధం లేకుండా స్థాపించిన సంఘం బిఎంఎస్ 72 సంవత్సరాలు పూర్తి చేసుకుని దేశంలో అతి పెద్ద కార్మిక సంఘంగా పేరుగాంచిన అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు వారి హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి హక్కులను కాపాడినది ఈరోజు నడికూడ మండల అధ్యక్షులు తాళ్ల పున్నం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమము జరిగినది హమాలీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం నిత్యం హమాలీలు లేనిది రవాణా సౌకర్యం నడవదు కానీ వారికి గుర్తింపు లేదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వారికి ఎలాంటి అపాయం జరిగిన తక్షణమే వారి కుటుంబ సభ్యులు పది లక్షల ఆర్థిక సాయం అన్ని విధంగా ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేస్తున్నాం ఆరోగ్య భీమ ఇన్సూరెన్స్ వారి కుటుంబంలో ఒక ఉద్యోగం ఇల్లు లేని వారికి ఇల్లు కట్టించుట వారి పిల్లల చదువులకు ఆర్థికంగా సహకరించాలని డిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర భవన కన్స్ట్రక్షన్ కార్యదర్శి అడ గాని జనార్దన్ రావు మాట్లాడుతూ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రమ తగిన ఫలితం ఇవ్వాలని కార్మికులకు గుర్తించి సంక్షేమ బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని కోరుచున్నాము కార్మికులకు మండల కేంద్రాలలో భవనం కట్టించాలని కోరుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

# ఐఐటీ విద్యార్థిని సన్మానించిన..ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం..



**జహీరాబాద్, నేటిధాత్రి:** మొగుడంపల్లి మండలం రాయిపల్లి తాండకు చెందిన తొగుజాదవ్ (టీచర్) కుమారుడు శ్రీవర్ధన్ జాదవ్ ఐఐటీ మద్రాస్ (చెన్నయ్) యూనివర్సిటీలో సీటు పొందిన చదువుతున్న సందర్భంగా విద్యార్థిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన సన్మానించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం,ఈ సందర్భంగా వై.నరోత్తం గారు మాట్లాడుతూ అన్నిటికీ మూలం విద్యనే అని విద్యార్థి మరింత బాగా చదివి ఉన్నత శిఖరాలను ఎదగాలని ఆకాంక్షిసిస్తూ నియోజకవర్గానికి రాస్ట్రానికి మంచి పేరు తేవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో శివకుమార్, యస్.గోపాల్,యం.మల్లేశం,చెంగల్ జైపాల్,యం. డి.సలీమ్,విద్యార్థి తల్లి దండ్రులు జయశ్రీ తొగు జాదవ్,ఆరుష్ జాదవ్, తదితరులు ఉన్నారు

# దేశాన్ని విచ్ఛిన్నం చేయా లనే కుట్రలను భారతీయ జనతా పార్టీకి ఉండదు

**▸▸బిజెపి మండలఅధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ...**



**శాయంపేట, నేటిధాత్రి:** ఢిల్లీలో పార్లమెంట్ ఆవరణ లో కొంతమంది విద్యార్థుల పేరుతో దేశ వ్యతిరేక భావజా లాన్ని ప్రోత్సహిస్తూ, భారత దేశ సమైక్యతను దెబ్బతీ యాలనే ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ శాయంపేట మండలం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దేశానికి భవిష్య త్తు కానీ విద్యార్థుల అమాయ కత్వాన్ని అడ్డం పెట్టుకుని కొందరు రాజకీయ స్వార్థంతో దేశ వ్యతిరేక కార్యకలాపా లకు పాల్పడటం అత్యంత దురదృష్టకరం. భారతదేశ సమైక్యత, రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని బలహీ నపరిచే ఏ ప్రయత్నాన్నైనా భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ప్రతిఘటిస్తుంది" అని పేర్కొన్నారు.దేశాన్ని ముక్కలుగా చేయాలనే నినాదాలు, విభజనవాద భావజాలం, విదేశీ శక్తులకు అనుకూలంగా ఉండే కుట్రలను దేశ ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని అన్నారు. విద్యార్థులు చదు వుతో పాటు దేశభక్తి, రాజ్యాం గ విలువలు, జాతీయ సమై క్యతను కాపాడే దిశగా ముం దుకు సాగాలనిసూచించారు . దేశాన్ని బలహీనపరిచే శక్తులకు యువత దూరంగా ఉండాలి. భారతదేశం ఒక్కటే, భారత మాత ఒక్కటే దేశ సమగ్రతకు విఘాతం కలిగిం చే ప్రతి కుట్రను బీజేపీ ప్రజల సహకారంతో తిప్పికొడుతుం ది. అవసరమైతే ఇటువంటి దేశ వ్యతిరేక శక్తులపై రాష్ట్ర వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు చేపడతాం" అని నరహరిశెట్టి రామకృష్ణ హెచ్చరించారు. చివరిగా, దేశ సమైక్యతను కాపాడడం ప్రతి భారతీయుడి బాధ్యత అని, యువత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# వనపర్తి లో సర్ ఓటర్ ప్రక్రియను పరిశీలించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి పట్టణములో 22 వ వార్డు బాలాభ వన్ లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ కౌన్సిలర్ ఏర్వ.అరుణ శ్రీనివాసులును బీ ఆర్ ఎస్ నేతలు సర్ ఓటర్ ప్రక్రియ ను పరిశీలించారుసర్ఓటర్ జాబితా సవరణ జరుగుతున్న విధానాన్ని పరిశీలించి పట్టణములో సర్ ప్రక్రియ మందకొడిగా సాగుతుందని జిల్లా అధికారులు దృష్టి సారించి 100శాతం ఓటర్ నమోదు జరిగేవిధంగా కృషి చేయాలని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు ఈసందర్భంగా 22వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఏర్వ.అరుణ శ్రీనివాసులు సర్ ప్రక్రియ ప్రారంభం నుండి వార్డు ప్రజలకు ఫామ్స్ ఫిలిప్ చేయడం ప్రజలకు అందుబాటులో ఉండి సర్ ప్రక్రియ సాజావుగా సాగడానికి చేస్తున్న కృషి చేస్తూ న్న శీదుకు అరుణ ను మాజీ మంత్రి అభినందించారు వనపర్తి లో అన్ని వార్డులలో బీ ఆర్ ఎస్ నేతలు బీ ఆర్ ఎస్ మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు శ్రద్ధ వహించి అర్హులైన ఓటర్స్ తుది జాబితాలో ఉండేవిధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.మాజీ మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి వెంట నందిమల్ల.అశోక్, జోహెబ్ హుస్సేన్,హేమంత్ ముదిరాజ్,చిట్యాల.రాము,లక్ష్మణ్ గౌడ్ బ్రదర్స్,క్రాంతి,గౌనికాడి. యాదయ్య,యూసుఫ్,హరీఫ్ మరియు బి.ఎల్.ఓ ఖాతున్, అంగన్వాడీ టీచర్ ఈశ్వరమ్మ,యువరాజ్ మీడియా ఇంచార్జి నంది మల్ల అశోక్ తదితరులు ఉన్నారు

## జర్నలిస్టుల హక్కుల రక్షణే 'టిజెఎ' ధ్యేయం



▸▸వృద్ధులకు అన్నదానం చేసి మానవత్వం చాటుకున్న జర్నలిస్టులు...

▸▸12వ ఆవిర్భావ వేడుకల్లో కేక్ కట్ చేసిన జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్...

▸▸లక్ష్మణ్ నాయకత్వంలో రాష్ట్రంలో బలమైన శక్తిగా అసోసియేషన్.....

**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ,సంక్షేమం, సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ నిరంతరం పోరాడుతోందని టిజెఎ జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్ స్పష్టం చేశారు.జిల్లా కేంద్రంలో గురువారం తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టిజెఎ) 12వ ఆవిర్భావ వార్షికోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్ ఆదేశాల మేరకు,రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్ నేతృత్వంలో ఈ వేడుకలను వైభవంగా చేపట్టారు.ఈ సందర్భంగా వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జర్నలిస్టులు వృద్ధులకు అన్నదానం చేసి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.అనంతరం అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను అధికారికంగా ప్రారంభించారు.ఈ వేడుకల్లో జిల్లాలోని జర్నలిస్టు నాయకులు,సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.రాష్ట్రంలోని జర్నలిస్టులందరినీ ఒకే తాటిపైకి తెచ్చి వారి ఐక్యతను చాటడంలో టిజెఎ కీలక పాత్ర పోషిస్తోందని నాయకులు పేర్కొన్నారు.సంస్థను రాష్ట్రవ్యాప్తంగా అగ్రగామిగా, బలమైన శక్తిగా తీర్చిదిద్దడంలో వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్ అందిస్తున్న సేవలు,క్రమశిక్షణ అభినందనీయమని కొనియాడారు.భవిష్యత్తులోనూ జర్నలిస్టుల సంక్షేమానికి, వృత్తిపరమైన రక్షణకు టిజెఎ అండగా ఉంటుందని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో టిజెఎ జిల్లా నాయకులు సారంగరావు,దేగ ఆంజనేయులు,నాంపల్లి గట్టయ్య,గంగులు,అమర్నాథ్ రెడ్డి, గౌతం, పురుషోత్తం, ప్రేమ్ జీవన్, సతీష్, వినీత్, సభ్యులు, స్థానిక జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎంఆర్ బకాయిలను తక్షణమే పూర్తి చేయాలి



▸▸జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు..

**మంచిర్యాల, నేటిధాత్రి:** జిల్లాలో సిఎంఆర్ బకాయిలను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు.గురువారం జిల్లాలోని జన్నారం మండలం పొనకల్ గ్రామంలో గల శ్రీ శివసాయి రాఘవేంద్ర రైస్ మిల్లు,మర్రిగూడ గ్రామంలోని రాజరాజేశ్వరి రైస్ మిల్లులను,దండేపల్లి మండలం లింగాపూర్‌లోని శ్రీ కృష్ణ అగ్రో ఇండస్ట్రీస్,పెద్ద పేటలోని భవాని ఇండస్ట్రీస్,కన్నెపల్లిలోని వెంకటేశ్వర పీబీఆర్ఎం, రాధాకృష్ణ ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆయా మండలాల తహసీల్దార్‌లతో కలిసి పరిశీలించి అధికారులతో వరి ధాన్యం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) పెండింగ్ అంశంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2025--26 వానాకాలం, యాసంగి సీజన్‌లకు సంబంధించిన పెండింగ్ సిఎంఆర్ బియ్యం సంబంధిత పురోగతిని సమీక్షించారు.రైస్ మిల్లులలో పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్‌ను వెంటనే పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించాలని, నిర్దేశిత గడువులోగా సిఎంఆర్‌ను పూర్తి చేయని పక్షంలో ఆ ధాన్యాన్ని మెరుగైన పనితీరు కనబరిచే ఇతర రైస్ మిల్లులకు తరలించే చర్యలు తీసుకుంటామని రైస్ మిల్లుల యాజమాన్యాలకు సూచించారు.అనంతరం జన్నారం,దండేపల్లి తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు.సాదాబైనామా, భూ భారతి,రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకొని,రికార్డులను అనుసరించి 60 రోజులకు పైగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జన్నారం,దండేపల్లి మండలాల తహసిల్దార్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం



**కేటీఆర్ జన్మదిన సందర్భంగా.. గిఫ్ట్ ఏ స్మైల్ 52000 /-వేల రూపాయల నగదు అందజేత**

**కొడిమ్యాల, నేటిధాత్రి:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెట్టుపల్లి హరేందర్ తీవ్ర అనారోగ్యంతో కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా గురువారం రోజున కొడిమ్యాల మండల బిఆర్ఎస్ నాయకులు అందరూ కలిసి 52000/- రూపాయలు జమచేసి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ 50వ జన్మదిన సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా హరేందర్ కు వైద్య ఖర్చుల నిమిత్తం నగదును చెట్టుపల్లి హరేందర్ భార్య కు అందజేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పునుగొటి కృష్ణారావు, పులి వెంకటేష్ గౌడ్, కోరండ్ల నరేందర్ రెడ్డి, పోలు రాజేందర్, ఆకునూరి మల్లయ్య, ఎంఢ్రీ కాయల శ్రీనివాస్, కోలకాని సత్యం, శంకర్ నాయక్, బల్కం మల్లేశం యాదవ్, గంగుల మల్లేశం యాదవ్, శేఖర్, బసనవేని మహేష్, ధర్మపురి, లక్ష్మణ్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఓటరు సవరణ ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే

**ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.**

**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు సవరణ ( సర్) ప్రక్రియను ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంటింటికీ తిరుగుతూ సర్వే బృందాల పనితీరును పరిశీలించి, ప్రజలతో మాట్లాడి ఓటరు వివరాల నమోదు తీరును తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి





ఒక్కరి ఓటు హక్కు పరిరక్షించబడేలా ప్రత్యేక శ్రద్ధతో సవరణ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు మరియు ఇతర వివరాలు నిబంధనలకు అనుగుణంగా కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు.ప్రజలు కూడా ఓటరు సవరణ ప్రక్రియలో భాగస్వాములై అవసరమైన పత్రాలు సమర్పించి, సర్వే సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరారు. పారదర్శకంగా, సమర్థవంతంగా ప్రక్రియ పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బానోతు సునీత, మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, ఆర్టీసీ నెంబర్ రావుల మురళీ, సీనియర్ నాయకులు దాస్రూ నాయక్, మాజీ ఎంపీపీ సురేందర్, మండల నాయకులు, సర్పంచ్లు ఎన్నికల అధికారులు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థినుల భద్రతే లక్ష్యం.. ముదిగుంట పాఠశాలలో షీ టీమ్ అవగాహన సదస్సు



జైపూర్, నేటిధాత్రి: మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఎస్సై ఉషారాణి ఆదేశాల మేరకు విద్యార్థినుల భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో గురువారం జైపూర్ మండలం ముదిగుంట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీమ్ సిబ్బంది మాట్లాడుతూ..మహిళలు,బాలికల భద్రత కోసం షీ టీమ్ అందిస్తున్న సేవలు,వాటి లక్ష్యాలను వివరించారు. వేధింపులు,అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే డయల్-100కు ఫోన్ చేయాలని లేదా రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700,మంచిర్యాల షీ టీమ్ వాట్సాప్ నంబర్ 8712659385లకు సమాచారం అందించాలని సూచించారు.సమస్యలను ధైర్యంగా తెలియజేయాలని,షీ టీమ్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని విద్యార్థినులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం

**హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం.. ఉమ్మడి ఉద్యమానికి అన్ని ఆటో సంఘాల తీర్మానం..**



**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల పట్టణంలోని వివేకవర్ధిని డిగ్రీ కళాశాల ప్రాంగణంలో గురువారం హెచ్ఎంఎస్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం అన్ని ఆటో సంఘాలు ఐక్యంగా పోరాడాలని తీర్మానించాయి. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఏ, బీఆర్‌టీయూ,బీఎంఎస్, 246 మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్,జేఏసీ ఆటో యూనియన్ తదితర సంఘాల జిల్లా నాయకులు పాల్గొని ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..మహాలక్ష్మి పథకం అమలు తర్వాత ఆటోలకు గిరాకీ గణనీయంగా తగ్గి వేలాది మంది ఆటో డ్రైవర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే రాపిడో సేవల వల్ల కూడా ఆటో డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతింటోందని పేర్కొన్నారు.రాపిడో సేవలను అరికట్టేందుకు అన్ని ఆటో సంఘాలు ఐక్యంగా పోరాటం చేస్తాయని,అవసరమైతే జిల్లా వ్యాప్తంగా బంద్ నిర్వహించి రాపిడో కార్యకలాపాలను అడ్డుకుంటామని హెచ్చరించారు.

**ప్రభుత్వానికి ఆటో సంఘాల ప్రధాన డిమాండ్లు:** రూ.1,000 కోట్ల నిధులతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.ఆటో సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి.ఆటో డ్రైవర్లకు జీవన భృతి కింద రోజుకు రూ.500 చొప్పున, నెలకు రూ.15,000 అందించాలి.50 సంవత్సరాలు దాటిన ఆటో డ్రైవర్లకు నెలకు రూ.6,000 పెన్షన్ మంజూరు చేయాలి.మహాలక్ష్మి పథకం వల్ల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి.ఆటో డ్రైవర్ల కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలు కల్పించాలి.ఆటోలకు సంబంధించిన బీమా,ఫిట్‌నెస్ ధ్రువీకరణ,ఇతర ప్రభుత్వ రుసుములను ప్రభుత్వమే భరించాలి.డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,లేనిపక్షంలో అన్ని ఆటో సంఘాలను కలుపుకొని జిల్లా వ్యాప్తంగా ఉమ్మడి ఉద్యమ కార్యాచరణ చేపడతామని నాయకులు హెచ్చరించారు.ఈ సమావేశంలో హెచ్ఎంఎస్ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎండీ షఫీ,ప్రధాన కార్యదర్శి తగరం శ్రీనివాస్,జేఏసీ జిల్లా అధ్యక్షుడు కట్ట రామ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఏ పట్టణ ప్రధాన కార్యదర్శి సుద్దాల రాజు, బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు చల్ల విక్రం, 246 ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పొట్ట మధు, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు అభి పాషా తదితర నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఆరు మొక్కలు.. పచ్చని నెక్కొండకు శ్రీకారం



**నెక్కొండ, నేటిధాత్రి:**గ్రామాన్ని మరింత పచ్చదనంతో నింపాలనే లక్ష్యంతో నెక్కొండ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికి ఆరు మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ అధ్యక్షతన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగం శ్రావణి, వార్డు సభ్యులు బి. రవి, శ్రావణి, మౌనిక, అమీర్, విజేందర్ తదితరులు పాల్గొని గ్రామస్తులకు పండ్ల మొక్కలు, పూల మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి ఇంటి ఆవరణ పచ్చదనంతో కళకళలాడేలా గ్రామపంచాయతీ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పంపిణీ చేసిన మొక్కలను ప్రతి కుటుంబం బాధ్యతగా నాటి, సంరక్షించి పెద్ద చెట్లుగా పెంచాలని కోరారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## కేటీఆర్ జన్మదినం వేళ.. ప్రభుత్వ బడుల్లో ఉచిత పుస్తకాల పంపిణీ

●బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కానుక

●హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** చందానగర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ పుట్టినరోజును పురస్కరించుకుని ఉమ్మడి చందానగర్ డివిజన్‌లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై సామగ్రిని అందజేశారు. వేముకుంట ఉర్దూ,



తెలుగు మీడియం బడులు, వేమన వీకర్ సెక్షన్, శివాజీ నగర్, ఇందిరా నగర్ బస్తీ పరిధిలోని 5 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థులకు రూ. 3 లక్షల విలువైన 5,000 నోట్‌బుక్స్, 600 పెన్సిల్ బాక్స్‌లను కానుకగా ఇచ్చారు. పేద విద్యార్థులకు చేయూతనందించడమే ధ్యేయంగా ఈ సేవలు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజన్న, సలీం, చందర్ రావు, నగేష్, ప్రమోద్, శేఖర్, వంశీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** ఆధునిక సాంకేతికతను సమర్థంగా వినియోగించినప్పుడే అభివృద్ధి వేగవంతమవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు.గురువారం ఐడిఓసీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం టీ ఫైబర్ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ అడ్మినిస్ట్రేటివ్ డెఫిషియన్సీ ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ పాల్గొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో



ప్రభుత్వ కార్యాలయాల్లో "ఏ.ఐ" ఆధారిత సాధనాల వినియోగం, ఫైళ్ల నిర్వహణ, నివేదికల తయారీ, డేటా విశ్లేషణ, కార్యనిర్వహణలో సమయాన్ని ఆదా చేసే విధానాలు, ప్రజా సేవల్లో సాంకేతికత పాత్ర వంటి అంశాలపై నిపుణులు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికతను ప్రభుత్వ పనుల్లో సమర్థవంతంగా వినియోగించేందుకు ప్రతి అధికారి, ఉద్యోగికి శిక్షణ అవసరమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలోనే కాకుండా ఐఏఎస్ అధికారులకు కూడా (ఏఐ)పై శిక్షణ ఇస్తున్న నేపథ్యంలో, జిల్లా స్థాయిలో అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి శిక్షణ అవసరమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న "తెలంగాణ రైజింగ్--2047" సాధనలో జిల్లాల అభివృద్ధి కీలకమని తెలిపారు. ప్రస్తుతం అనేక మంది అధికారులు (చాట్ జిపిటి, క్లాడ్ ) వంటి "ఏఐ" సాధనాలను ఉపయోగిస్తున్నారని, అయితే వాటిపై పూర్తిగా ఆధారపడకుండా జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు. ఏఐ పనులను సులభతరం చేసి, జ్ఞానాన్ని పెంపొందించే సాధనమే కానీ, తుది నిర్ణయం మాత్రం అధికారులదేనని స్పష్టం చేశారు. ఏఐ ఇచ్చే సమాచారం, సూచనలను తప్పనిసరిగా ధృవీకరించిన తర్వాతే వినియోగించాలని సూచించారు. పరిపాలనా కార్యక్రమాల్లో ఏఐ ను విస్తృతంగా వినియోగిస్తున్నారని తెలిపారు. అనంతరం జిల్లా పరిపాలనలో ఉపయోగిస్తున్న కొన్ని ఏఐ సాధనాలను అధికారులకు ప్రాక్టికల్‌గా ప్రదర్శించి, వాటి వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్,విజయలక్ష్మి, ఎఐ ఎక్స్ పర్ట్స్ ధీరజ్, రాహుల్, ఈడీఎం శ్రీకాంత్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న రేవంత్ రెడ్డి-మచ్చ రమేష్




**కరీంనగర్, నేటిధాత్రి:** రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ (ఎఐఎస్ఎఫ్) రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపుమేరకు కరీంనగర్ జిల్లాలో 'చలో కలెక్టరేట్' కార్యక్రమంలో భాగంగా స్థానిక తెలంగాణ చౌక్ నుండి భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించి కలెక్టరేట్ వద్ద విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. "హలో విద్యార్థి, చలో కలెక్టరేట్" అనే నినాదంతో విద్యార్థి హక్కుల సాధన కోసం నాయకులు, విద్యార్థులు కదలివచ్చి ప్రభుత్వ నిర్లక్ష్య తీరుకు వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. కలెక్టరేట్ లోపటికి వెళ్లే ప్రయత్నం చేయగా పోలీసుల అడ్డుకొని అరెస్టు చేశారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసిందని, ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోతే విద్యార్థులు చదువుకునేది ఎట్లని, పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆసరగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని రేవంత్ రెడ్డి ఎత్తివేసే కుట్ర చేస్తున్నారని, రేవంత్ రెడ్డి వద్ద విద్యా శాఖ ఉన్న విద్యార్థులకు ఉపయోగం లేదని, మద్యం శాఖకు మంత్రి ఉంటారు కానీ విద్యాశాఖకు మంత్రిని నియమించరని తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా, గత కొద్ది కాలంగా పెండింగ్‌లో ఉన్న పదకొండు వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిలను విడతల వారీగా కాకుండా, మొత్తం నిధులను ఒకేసారి విడుదల చేయాలని స్పష్టం చేశారు. బకాయిలు రాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతుండటంపై చదువులకు వెళ్ళలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బకాయిలను ఒకేసారి విడుదల చేసి విద్యార్థులను ఆదుకోకపోతే, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని రమేష్ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, స్టేట్ కౌన్సిల్ నెంబర్ నునావత్ శ్రీనివాస్ నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కనకం సాగర్ ,జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు, నగర ఉపాధ్యక్షులు కసిరెడ్డి సందీప్ రెడ్డి, నగర సహాయ కార్యదర్శి బోయిన్ విష్ణువర్ధన్, రాజేష్, ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్మీడియట్ ప్రవేశాలు.

▸▸చదువు మధ్యలో ఆగిపోయిందా? తెలంగాణ ఓపెన్ స్కూల్లో పదవ తరగతి ఇంటర్ అడ్మిషన్లు.. చివరి తేదీ జూలై 28 ఇదే!

**కోదాడ, నేటిధాత్రి:** టెన్త్ కు 14 సంవత్సరాలు, ఇంటర్మీడియట్ కు 15, సంవత్సరాలు నిండి ఉండిన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రం ఓపెన్ స్కూల్ యందు పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ప్రవేశాలకు జూలై 28 లోగా అడ్మిషన్ పొందగలరని కోదాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ సెంటర్ కో ఆర్డినేటర్ ఎండి సలీం షరీఫ్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసినారు. పదవ తరగతిలో అడ్మిషన్ కొరకు టిసి ,లేదా రికార్డ్ సీటు ,ఆధార్ కార్డు జిరాక్స్ ,రెండు ఫోటోలు, కుల సర్టిఫికెట్ ఇంటర్మీడియట్ అడ్మిషన్ కొరకు పదవ తరగతి మెమో, ఆధార్ కార్డు ,రెండు ఫోటోలు, కులం సర్టిఫికెట్ల తో ఈనెల 28 లోగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కోదాడ సెంటర్ నందు సంప్రదించి అడ్మిషన్ తీసుకుని, అవకాశాలను సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు. పూర్తి వివరములకు ఫోన్ నెంబర్ 99124 51123 సంప్రదించగలరని తెలియజేసినారు.





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888



## • Opposition parties are attempting to corner the government.




- **The movement aims to force the resignation of Dharmendra Pradhan.**
- **The government stands firmly behind the Education Minister.**
- **The Centre has adopted a two-pronged strategy to suppress the movement.**
- **Opposition parties are striving to gain political mileage ahead of upcoming state elections.**
- **The issue serves as a weapon to challenge the government during the Parliament session.**
- **The government remains unwilling to yield to opposition pressure.**
- **It maintains that all necessary measures have already been taken.**

## • The Centre alleges the involvement of foreign forces behind the movement.

Hyderabad, Netidhathri :
The streets of the national capital, Delhi, once again reverberated with the roar of the youth. The 'Chalo Sansad' (March to Parliament) call given by the 'Cockroach Janata Party' captured nationwide attention on the very first day of the Parliament's monsoon session. Underlying the sudden transformation of what was intended to be a mere protest at Jantar Mantar into a siege of Parliament are deep-seated flaws in the education system, political maneuvering, and the accumulated frustration of students. While it is true that massive scams and paper leaks occurred during the previous UPA regime, the current protests are driven by compelling contemporary issues. Despite the Central Government conducting a re-examination for NEET in June 2026 and making some arrests, student discontent has not subsided. The controversy surrounding the tampering of OMR response sheets—which came to light following the July 2026 results—and the government's decision to restrict the Telegram app to curb the spread of leaks have exposed recent flaws in the system. Protesters are demanding more than just "stop-gap measures"; they are calling for compensation for victims of paper leaks and the enactment of a transparent "Exam Manifesto" law.

Initially, the event was planned merely as a peaceful sit-in protest at Jantar Mantar. However, two key developments transformed it into a "Chalo Sansad" (March to Parliament) protest. First was the belief that attempting to lay siege to Parliament on the very day its session began would generate nationwide pressure. Second, the student community was galvanized after police forcibly hospitalized environmental activist Sonam Wangchuk, who had been on a hunger strike for 21 days. Describing this as a "second freedom struggle," they marched towards Parliament. The singular demand of both the protesters and the opposition is the resignation of Union Education Minister Dharmendra Pradhan. Within the party, he holds an unassailable image as the formidable strategist who steered the BJP to a historic victory in the 2024 Odisha elections. Yet, the opposition is questioning whether Odisha politics have become more important to the BJP than the futures of millions of students. He became a primary target for protesters due to his initial dismissal of the leakage allegations and his failure to accept moral responsibility for the NTA's (National Testing Agency) lapses. Although the movement began independently with the backing of social media and the youth, opposition parties have been actively attempting to leverage it for political gain. The fact that CJP founder Abhijit Deepke previously worked with the Aam Aadmi Party's social media team, combined with the direct participation of leaders like Manish Sisodia and Atishi in the protests, has lent further momentum to this narrative. While Leader of the Opposition in the Lok Sabha Rahul Gandhi has extended his full support, student wings affiliated with Left parties have played a pivotal role in mobilizing the crowds.

### Opposition Strategy

Although the 'Chalo Sansad' (March to Parliament) movement appears to be an issue related to education, a fierce strategic battle is unfolding behind the scenes among the country's major political parties. While the 'Chalo Sansad' movement was initiated by the 'Cockroach Janata Party,' the Congress party and Left parties have extended strong external support, transforming it into a key political weapon to confront the ruling party in Parliament. Rahul Gandhi, the Leader of the Opposition in the Lok Sabha, has declared his full support for the movement and the students' demands. On the very first day of the Parliament's Monsoon Session, Congress MPs insisted on an immediate discussion regarding the NEET irregularities in both the Lok Sabha and the Rajya Sabha. Although a section within the Congress ecosystem initially felt that students should fight through established major opposition parties rather than independently, Congress cadres rallied behind the students after witnessing the intensity of the movement on the ground. Prominent leaders from Left parties like the CPI and CPI(M) personally participated in the protests at Jantar Mantar. Student organizations affiliated with Left parties, such as SFI and AISA, participated in the 'Chalo Sansad' march in large numbers and played a pivotal role in mobilizing the public. Along with the Aam Aadmi Party, Samajwadi Party, and Trinamool Congress, the Left parties have openly supported this campaign. Opposition parties within the INDIA bloc are aiming to harness the students' anger as a powerful tool for public mobilization against the Central Government. With assembly elections approaching in several states, the Congress, AAP, and Left parties have thrown their weight behind this movement. The opposition's strategy is based on the belief that there is no better opportunity to woo young voters. It is an open secret that CJP founder Abhijit Deepke's past social media background—specifically his association with AAP—helped make this protest go viral on digital platforms. Senior AAP leaders Sanjay Singh, Manish Sisodia, and Atishi personally visited Jantar Mantar to support the CJP protests. Although the movement was not created by the Aam Aadmi Party itself, AAP is actively leveraging the situation—where youth have taken to the streets of the national capital amidst the ongoing Parliament session—to gain political mileage and put the central government in a tight spot. Meanwhile, the protesters have clarified that they will not use the flags of any political party and will stage a peaceful protest using only the national flag. On the other hand, leaders from the ruling BJP, such as MP Kangana Ranaut, have criticized the movement, alleging that a political agenda and a conspiracy by the opposition lie behind it. Past large-scale protests, such as the farmers' agitation, had put the government in a difficult position; to prevent this student movement from escalating to that level, the ruling party has initiated a dialogue process by deploying a senior leader like J.P. Nadda. However, the BJP is hesitant to take action against Dharmendra Pradhan because he is viewed as a political hero in Odisha. Protesters are asking, "Is preserving its political standing in Odisha more important to the BJP than the future of millions of students?" Students across the country have died by suicide due to the severe mental stress caused by these exam leaks. Activists allege that the Education Minister has shown no empathy toward the affected families and parents, nor has he treated the situation as a national crisis. Left-wing parties and the Congress strongly accuse Pradhan of failing to rectify the flaws within the National Testing Agency (NTA) and of failing to severely punish the key figures behind the leaks and the coaching center mafia; they allege he is attempting to shield them. In the eyes of the protesters, while he may be a "strong political leader" capable of winning elections, he is simultaneously a "failed minister" when it comes to safeguarding the future of lakhs of students. Consequently, disregarding his political image, they are agitating under the banner of "Chalo Sansad" (March to Parliament), with his resignation as the sole demand.

### BJP's Counter-Strategy

Despite immense pressure, the NDA government, led by Prime Minister Modi, has stood firmly in support of Dharmendra Pradhan. The NDA believes that forcing a resignation in response to opposition demands would be perceived as a sign of government weakness. Simultaneously, the BJP is employing a two-pronged strategy. The first involves using the Delhi Police to impose Section 163 (formerly Section 144) and contain protests near the Parliament complex through measures like lathi-charges and tear gas. The second involves Union Minister J.P. Nadda personally stepping in to hold talks with representatives and attempting to de-escalate the agitation by assuring them that the government is ready to undertake a cleanup of the system. At the same time, the BJP is alleging the involvement of opposition parties and foreign entities (such as the George Soros Foundation) in the movement. The party is highlighting actions—such as ordering a CBI inquiry into the NEET controversy, arresting those involved in irregularities, conducting re-examinations at controversial centers, and introducing a new anti-paper-leak law—as proof of its commitment to the students' cause. It is also attempting to convince the public that the opposition is conspiring to create unrest in the country by exploiting students' grievances. Furthermore, it maintains that the resignation of a single individual would not provide a permanent solution to the issue.

### Demands of the Protesters

The government believes it has resolved the students' issues by conducting a re-examination for NEET. However, the protesters are not satisfied with merely holding a re-test. Their demands are far-reaching, aiming for permanent changes to India's education system through five key demands: 1. They insist that when systemic leaks occur, the minister in charge—not just lower-level staff—must be held accountable; the students argue this should serve as a lesson for future governments. 2. They demand a digital audit by independent IT experts regarding the controversy over the tampering of OMR sheets. 3. Legislation should be enacted requiring the government to provide immediate financial aid of ¹ 10,000 to affected students as compensation for mental and financial distress if a national exam is cancelled or postponed due to a paper leak. 4. The National Testing Agency (NTA), which has faced repeated failures, should be completely disbanded and replaced by a new, highly transparent autonomous board modeled after the UPSC. 5. Laws must be enacted to provide substantial financial assistance to the families of students who died by suicide due to the stress caused by these leaks, and to ensure that the "leak mafia" faces capital punishment or rigorous imprisonment through fast-track courts. In this chess game—where the opposition seeks political mileage and the ruling party aims for security and political stability—the future of ordinary students and the transparency of the nation's examination systems have become the true stakes.

### Movement Reaches the Courts

The movement has not remained confined to street protests; it has also reached the Supreme Court and the Delhi High Court. These developments have brought to the fore the constitutional debate regarding the right to protest in a democracy versus the government's responsibility to maintain law and order. Following the deterioration of social activist Sonam Wangchuk's health—who had been on an indefinite hunger strike at Jantar Mantar for 21 days—police forcibly moved him to Safdarjung Hospital in compliance with Delhi High Court orders. Reacting to this, Wangchuk's wife, Geetanjali Angmo, criticized the action, asserting that democratic governments should respect a patient's personal liberty. The Delhi High Court also admitted a petition alleging that police were maintaining round-the-clock surveillance and continuously videographing CJP activists protesting at Jantar Mantar. The court questioned whether the police were adhering to the historic 'Right to Privacy' (Article 21) guidelines laid down by the Supreme Court in 2017. Meanwhile, the Internet Freedom Foundation strongly condemned the suspension of internet services in Delhi. Citing the Supreme Court's verdict in the 'Anuradha Bhasin' case and the 2024 Telecommunication Rules, a demand was raised for the government to publicly disclose the reasons for internet shutdowns in writing. The Delhi Police registered multiple FIRs regarding the violent turn of the protests, invoking charges related to rioting, assaults on government employees, and the destruction of public property. Amidst the sound of lathis on the streets, opposition slogans in Parliament, and legal battles for rights, the 'Chalo Sansad' movement is poised to emerge as a significant new political development in India.







•పారిశ్రామిక రంగాన్ని పరుగులెత్తించిన పాలనా ప్రగతి చక్రం. •పదేళ్లలో హైదరాబాద్ రూపు రేఖలు మార్చిన ఆకుంటిత దీక్షకు నిలువెత్తు సాక్ష్యం.

హైదరాబాద్, నేటిధాత్రి:

నిజంగానే కేటిఆర్ తెలంగాణ సోల్జర్. తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమ కారుడు. తెలంగాణ వచ్చే దాకా తెగించిన వీరుల్లో ఒకరు. ముందుండి నడిచిన నాయకుడు. తెలంగాణ సాధనలో శక్తి వంచన లేకుండా సాగిన పోరాట యోదుడు. కేసిఆర్ ఆలోచనలు అమలు చేస్తూ, ఉద్యమ కారులకు స్పూర్తిని రగిలించిన నాయకుడు. తెలంగాణ సాధనలో ఉద్యమాన్ని రాజకీయాన్ని మిలితం చేసి, తెలంగాణ కల నెరవేర్చిన కేసిఆర్ అడుగుజాడల్లో సాగిన తెలంగాణ అసలు సిసలైన సైనికుడు. తెలంగాణ మొత్తం కేసిఆర్ వెంట నడుస్తున్న వేళ, కన్న కొడుకుగా అమెరికాలో వుండలేక ఉద్యమంలో తాను భాగస్వాముడైన నాయకుడు. తెలంగాణ మొత్తం తిరుగుతూ ప్రజల్లో చైతన్యం నింపారు. అలాంటి నాయకుడు పాలకుడుగా మారినా, నాయకుడిగా సాగినా రాజకీయాల్లో ఫైటర్‌గా గుర్తింపు పొందారు. ఉద్యమ కాలంలోనే కేటిఆర్ తన పోరాట పటిమను చూపించారు. ఇప్పుడు ప్రతిపక్షంలో వుంటూ ప్రభుత్వానికి చుక్కలు చూపిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే తెలంగాణ సర్కారుకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నారు. తెలంగాణ పాలకులకు ఊరిపి సలపనివ్వకుండా రాజకీయాలు నెరుపుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటుగా నూటికి లక్షపాళ్లు న్యాయం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ లోపాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్నారు. గత పదేళ్లలో కేటిఆర్ చేసిన సేవలు అన్నీ ఇన్నీకావు. ఆయన మంత్రిగా చేసిన అభివృద్ధి ఆనవాలు సాక్ష్యాలుగా కళ్లముందు కదలాడుతున్నాయి. ఇక కేటిఆర్ గురించి చెప్పాల్సి వస్తే ఆయనది నిండు గుణం. నిండైన మనస్తత్వం. ఎవరికీ నిందించే గుణం కాదు. ఒక్క మాటలో చెప్పాలంటే మంచి తనానికి నిదర్శనం. మంచి పాలనకు నిజ రూపం. మహోన్నత ఆశయ సాధనకు ఆయన నిర్వచనం. తెచ్చిన తెలంగాణను కాపాడడంలోనే కాదు, ప్రగతిలోనూ పరుగులు పెట్టించేందుకు ఆయన పడిన తపన అంతా ఇంతా కాదు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆయన సాగించిన ప్రగతి యాగం ఫలితాలు మన కళ్లముందు కదలాడుతున్నాయి. తెలంగాణను అన్ని రంగాలలో ముందుంచాలన్న కేసిఆర్ ఆశయ సాధనలో తన వంతు పాత్రను నిర్వహించి, దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెట్టే ప్రయత్నం చేశారు. అలా పారిశ్రామిక రంగంలో ఎక్కడో వున్న తెలంగాణను పదేళ్లలో ముందు వరుసలో నిలబెట్టారు. ఐటి రంగాన్ని దేశంలోనే దూసుకుపోయేలా చేశారు. పది వేల కోట్ల రూపాయల టర్నోవర్ వున్న ఐటి ఎగుమతులను ఏకంగా రెండు లక్షల కోట్లకు చేర్చడంలో కేటిఆర్ కృషి సామాన్యమైంది కాదు. అందుకే యూత్ కేటిఆర్‌ను ఒక ఐకాన్‌గా తీసుకుంటున్నది. ఒక్క తెలంగాణ యువతేకాదు, దేశం నలుమూలల నుంచి వచ్చి ఐటి ఉద్యోగాలు చేస్తున్న ఎంత మంది ఐటియువ ఉద్యోగులు కేటిఆర్‌ను పదే పదే సెమినార్లకు ఆహ్వానిస్తుంటారు. కేటిఆర్ నుంచి స్పూర్తి పొందుతుంటారు. ప్రతి వ్యక్తికి కేటిఆర్ ఇచ్చే విలువ,మర్యాద అందరికీ సాధ్యం కాదు. అది కొంత మందికి మాత్రమే సొంతం. చిన్న చిన్న పిల్లలు కూడా ఆయన అభిమానానికి పాత్రులౌతారు. ఓసారి ఓ స్కూల్ కు వెళ్లిన అమ్మాయి, తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో ఒక్కసారి కేటిఆర్‌ను చూడాలని అనుకున్నది. ఇంటివైపు వేయాల్సిన అడుగులు తెలంగాణ భవన్ వైపు వేసింది. తెలంగాణ భవన్‌కు చేరింది. తాను కేటిఆర్‌ను చూడాలని కోరింది. ఆ సమయంలో అక్కడ లేని కేటిఆర్, తన కోసం వచ్చిన అమ్మాయిని కలిసేందుకు పరుగు పరుగున వచ్చారు. ఆ అమ్మాయిని కలిశారు. ఎందుకొచ్చావని అడిగితే మిమ్మల్ని చూడాలని, మీకు అభినందనలు తెలియజేయాలని చెప్పడం నిజంగా ఏ నాయకుడికి అలాంటి అనుభవం దక్కలేదు. ఒక చిన్నారికి కనిపించిన కేటిఆర్ మనసత్తత్వం కాంగ్రెస్ నాయకులకు మాత్రం నచ్చలేదు. బోసినవ్వుల అవ్వలు కూడా కేటిఆర్‌ను కలిసినప్పుడు వారు పడే సంతోషం అంతా ఇంతా కాదు. ఒక నాయకుడితో మాట్లాడుతున్నట్లు కాకుండా, తమ మనవడితో మాట్లాడినట్లు ఎంతో ఉల్లాసంగా, సంతోషంగా కేటిఆర్‌తో మాట్లాడుతారు. కేటిఆర్ మాట తీరుకు అవ్వలు కూడా మురిసిపోయిన సందర్భాలు అనేకం వున్నాయి. కేటిఆర్ పెదవుల మీద ఎప్పుడూ చిరునవ్వులు తొనికిసలాడుతున్నా కాంగ్రెస్ నాయకులకు నచ్చదు. ప్రతి మనిషిలో ఎప్పుడో ఒకప్పుడు ఏదో సమయంలో అసహనం కనిపించొచ్చు. కాని కేటిఆర్‌కు అ లాంటి అసహనం ఎన్నడూ కనిపించదు. అయినా కేటిఆర్‌కు అహం ఎక్కువ అంటూ కాంగ్రెస్ పదే పదే ప్రచారం చేస్తుంది. కల్మషం లేని కేటిఆర్ నవ్వులు అవ్వలకు అర్దమైందే కాని, కాంగ్రెస్‌కు వెక్కిరింతలా కనిపిస్తుంది. కేటాఆర్ నవ్వులు కూడా నచ్చక కేటిఆర్‌ను తిడుతుంటారు. నవ్వడం ఒక యోగం. నవ్వించడం ఒక బోగం అని పెద్దలన్నారు. ఎందుకంటే ఎలాంటి కల్మషం లేనప్పుడు మనిషిలో నవ్వులు విరబూస్తాయి. అలాంటి చిరునవ్వుల చిరునామా కేటిఆర్‌ను అబాసు పాలు చేయాలని కాంగ్రెస్ కళ్లలో ఒత్తులు వేసుకొని చూస్తున్నా కుదరడం లేదు. పళ్లున్న చెట్టుకే రాళ్లు అనేది సామెత. అలాగే ప్రజల మనసు గెల్చుకొని , వరుసగా ఎన్నికల గెలుపులో కాంగ్రెస్‌ను ఓడిస్తున్న కేటిఆర్‌పై ఎన్ని నిందలు వేసినా అవి నీటి మీద రాతలే అని ప్రజలకు తెలుసు. అందుకే పాలనా పరంగా కేటిఆర్‌ను విమర్శించే అవకాశం లేకపోవడంతో వ్యక్తిత్వ హననం చేస్తూ వస్తున్నారు. ఆయనపై లేని ముద్రలు వేసే ప్రయత్నం గతం కన్నా, కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారు. మంత్రిగా ఆయన చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ నాయకుల ఓర్వలేని తనంతో, వ్యక్తిగత విమర్శలకు దగుతున్నారు. కేటిఆర్‌ను తిట్టడానికి ఎంతకైనా దిగజారుతున్నారు. కాని పెదవులపై చెరవగని చిరనవ్వు కేటిఆర్ సొంతం. నిర్మలమైన, నిష్కల్మమైన నవ్వుకు ఆయనకే సొంతం. అలా కేటిఆర్ నవ్వులను కూడా కాంగ్రెస్ పార్టీ ఓర్వలేకపోతోంది. కేసులుతో బెరించాలని చూసింది. అలా అయినా సరే కేటిఆర్‌లో ఆందోళన చూడాలని కాంగ్రెస్ నాయకులు, పాలకులు కలలు గన్నారు. అదీ కుదరడం లేదు. కేటిఆర్ దూకుడుకు అడ్డుకట్ట వేయాలని అనేక సార్లు ప్రయత్నం చేసింది. కాని ఎక్కడా పాలకపక్షం కాంగ్రెస్‌కు అవకాశం చిక్కడం లేదు. టెలిఫోన్ ట్యాపింగ్ అన్నారు. అక్కడా కూడా కేటిఆర్ దొరకలేదు. రకరకాలుగా కేటిఆర్‌ను కేసుల్లో ఇరికించాలని అనుకున్నారు. ఎక్కడా సాధ్యం కావడం లేదు. దాంతో కేటిఆర్ మీద అక్కసును మరింత పెంచుకున్నారు. ఆయన వేసే ప్రతి అడుగును అడ్డుకోవడమో, విమర్శించడమో చేస్తున్నారు. ఓ వైపు కాంగ్రెస్ కేటిఆర్‌ను అణిచి వేయాలని చూస్తుంటే, ప్రజల్లో ఆయనపై క్రేజ్ విపరీతంగా పెరగుతోంది. గత కొంత కాలంగా కేటిఆర్ మీద ప్రజల్లో అమాంతం అభిమానం పెరుగుతూ వస్తోంది. ఇది కాంగ్రెస్ నాయకులకు జీర్ణం కావడం లేదు. మానసికంగా కేటిఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చూసినా కాంగ్రెస్ నాయకుల వల్ల కావడం లేదు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసే చప్పుడు ఎమ్టీవెసెల్స్ మేక్ మచ్ నాయస్ లాంటిది. కేటిఆర్ మనస్తత్వం నిండు కుండలాంటిది. అది ఎప్పటికీ తొనకదు. ఆ విషయం అర్ధంకాక, కాంగ్రెస్ నాయకులు రకరకాల ప్రయత్నాలు రెండున్నరేళ్లుగా చేస్తున్నారు. కేటిఆర్‌ను అపకీర్తి పాలు చేయాలని సర్వ విధాల ప్రయత్నం చేస్తున్నారు. ఎక్కడికెళ్లినా కేటిఆర్ ముద్ర ప్రతి చోట చూసి కాంగ్రెస్ నాయకులకు డైజేషన్ కావడం లేదు. నగరంలో గత పదేళ్ల కాలంలో కేటిఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారు. వారు చేయలేక చతికిలపడిపోతున్నారు. తమ చేయలేకపోతున్నామని చెప్పలేక, నాలుగు బంగ్లాలు కడితే అభివృద్ధి అవుతుందా? అని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేస్తున్నారు. అలాంటి ఒక్క బిల్డింగు కూడా కట్టలేక కాంగ్రెస్ పాలకులు ఆపసోపాలు పడుతున్నారు. అయినా కేటిఆర్‌ను విమర్శిస్తూనే వుంటారు. అలా కాంగ్రెస్ నాయకులు కేటిఆర్‌ను తిట్టడం తప్ప , ప్రభుత్వంలోకి వచ్చినా లాభం లేని జనం ఇప్పటికే అనుకుంటున్నారు. సమయం కోసం ఎదురుచూస్తున్నారు. మళ్లీ బిఆర్ఎస్‌ను అదికారంలోకి తెచ్చుకోవాలనుకుంటున్నారు. కేసిఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలనుకుంటున్నారు. కేటిఆర్ సేవలు మళ్లీ ప్రజలు అందాలని కోరుకుంటున్నారు. అలాంటి ప్రజా నాయకుడు కేటిఆర్‌కు నేటిదాత్రి పుట్టిన రోజు శుభాకాంక్షలు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999